నవతెలంగాణ
వరంగల్
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

యువకులకు వాలీబాల్ కిట్ అందజేత

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని దాసరి బిక్షం ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారు దాసరి రమేష్ తన తండ్రి జ్ఞాపకార్థంగా మండల కేంద్ర యువకులకు వాలీబాల్ కిట్ ను ఆదివారం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. యువకులకు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పించడమే కాకుండా దేహదారుడ్యానికి తోడ్పడతాయన్నారు.యువకుల క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తన తండ్రి జ్ఞాపకార్థంగా వాలీబాల్ కిట్ని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు ఫోటోకి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ రామ స్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, వైస్ ఎంపీపీ రామ సహాయం ఉమారాణి ఉపేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, ఎంపీటీసీ మాద్గు రాజు, వెంకటేష్, సాయిరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





గోశాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆవరణలో పూజారి సొంత స్థలంలో రూ.2 లక్షలతో భక్తుడు పాల నరేష్ మెగా దంపతులు గోశాలను నిర్మించారు.ఈ గోశాలను ఆదివారం వేదమంత్రాలతో పూజించి గోషాలను నిర్మాణ దాత పాల నరేష్ తల్లిదండ్రులు పాల చంద్రకళ శ్రీనివాసు దంపతులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సాయిలి రమాదేవి ప్రభాకర్ దంపతులు,వీరాటి స్వర్ణ రవీందర్ రెడ్డి దంపతులు,వీరాటి లింగారెడ్డి, అంకతి నాగేశ్వరరావు,రాజగో పురం నిర్మాణ అధ్యక్షులు వెంకటగిరి, పాలడుగుల నాగరాజు, పూజారులు శ్రీనివాసాచారి,రామాచారి,ఫణీందర్,విష్ణు,సత్యనారాయణ,గుండా రవీందర్,పోకల సంపత్ కుమార్, నార్ల బాలరాజు,ప్రణీత్, నవనీత్, సాయి,రిత్విక్, రిత్రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో గోశాలను, రాజగోపురంను నిర్మించిన వారికి స్థానిక నాయకులు వీరాటి రవీందర్‌రెడ్డి, సాయిలి ప్రభాకర్ దంపతులు ధన్యవాదాలు తెలిపారు.



చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళా వేదికపై బాలవికాస (జన వికాస) ఆధ్వర్యంలో ఆదివారం బాలవికాస కోఆర్డినేటర్ శ్రీదేవి, రమ, లక్ష్మి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రంలో ప్రతిరోజు తాగునీరు అందించడానికి ముందుకు వచ్చిన వెలగందుల పూర్ణచందర్ వాటర్ ప్లాంట్ వారిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ బాటసారుల దాహార్తిని తీర్చడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. కార్యక్రమంలో రజిత, సాంబలక్ష్మి, సుజాత, కవిత, రాణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



అనాథ బాలికకు 'శ్రీనివాస్‌రెడ్డి' చేయూత

నవతెలంగాణ-రాయపర్తి

తల్లి పొత్తిళ్లలో ఉన్నప్పుడే తండ్రిని తండ్రిని కోల్పోయింది.. పాఠశాలకు వెళ్తూ అక్షరజ్ఞానం పొందే సమయంలో తల్లి అకాల మరణం చెందడంతో బాలిక అనాథగా మారింది.దీంతో ఎస్ఆర్ఆర్ సంస్థల అధినేత పరిపాటి శ్రీనివాస్‌రెడ్డి బాలికకు అన్ని తానై అండగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన ఐత యాకయ్య-కొమురమ్మ దంపతులు ఏకైక కూతురు రేణుక. యాకయ్య గత 11ఏండ్ల క్రితం అనారోగ్యంతో మతి చెందడంతో కొమరమ్మ కాయకష్టం చేసుకుంటూ కూతురును సాదుకుంటుంది. మూడు నెలల క్రితం ఆమె కూడా అనారోగ్యంతో మతి చెందడంతో రేణుక అనాథగా మారింది. నిలువ నీడలేని దీన పరిస్థితుల్లో ఉన్న రేణుకను పరిస్థితిని చూసి చలించి పోయిన శ్రీనివాస్‌రెడ్డి రూ.2లక్షలతో ఇల్లు నిర్మించారు. ఆదివారం బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్మించిన ఇళ్లను రేణుకకు అందజేశారు.శ్రీనివాస్‌రెడ్డి సేవా గుణం తిరుపట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఐత రాజు, ఐత సంపత్ పాల్గొన్నారు.



గంజాయి స్వాధీనం

నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన సనిగిరెడ్డి రాకేష్ ఈ నెల 13న సాయంత్రం 4.30 గంటలకు పర్వతగిరి ఎస్సై జి వెంకన్న సిబ్బందితో కలిసి ఆదివారం తురకల సోమారం క్రాస్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు రాకేష్ డియో కేటీఎం టూ వీలర్ బైక్ మీద కాలేజ్ హ్యాండ్ బ్యాగ్‌లో ఎండు గంజాయితో వస్తూ పోలీస్ వారిని చూసి పారిపోతుండగా వెంటనే బ్యాగులో తనిఖీ చేయగా రెండు కిలోల ఎండు గంజాయి,దాని విలువ సుమారు 54,750 వుంటుందని పోలీసులు తెలిపారు. గంజాయినీ కరీంనగర్ కు చెందిన దమ్మాని నవీన్ అనే వ్యక్తి వద్ద గంజాయిని తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులు వెంటనే సదరు నిందితుడిని ఆధీనంలోకి తీసుకుని, బైకును పోలీస్ స్టేషన్ కు తరలించారు. పర్వతగిరి సీఐ ఈ శ్రీనివాస్ దర్యాప్తు చేపట్టి నిందితుడి అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు పంపించినట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం





వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయ మని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. వరంగల్ నగరం కాశిబుగ్గ లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా పరిశ్రమల అధికారి నరసిం హమూర్తి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఊరూరా మహనీయుని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వరంగల్ మహానగరంలోని కాశిబుగ్గలో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ కార్యాలయంలో డిఆర్డిఓ కౌసల్యాదేవి డిపిఎంలు మునిగాల దయాకర్ సరిత భవానీలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్ధన్నపేట మండలంలోని వివిధ గ్రామాల్లో ఉద్యోగ సంఘాలు ప్రజా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు వివిధ ర్యాలీలు ప్రదర్శనలు నడుమ డీజే పాటలతో అంబేద్కర్ నామస్మరణం ఊరురా పురవీధుల్లో మారుమ్రోగింది. వర్ధన్నపేట ఇల్లంద గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను విద్యార్థులకు పంపిణీచేశారు. నల్లబెల్లిలో ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమరయ్య ఆధ్వర్యంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వద్ధులకు చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు గోలి కొమురయ్య అజీజ్ పాషా తాటికాయల ఆనందం దళిత రత్న అవార్డు గ్రహీత బిర్రు సామెల్ సుధాకర్ వివో ఏ బిర్రు దయాకర్ బొందయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు దిలీప్ రాజు గోపాల్ శ్రీకాంత్ యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.కాశీబుగ్గ ప్రాంతంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రోడ్‌లో గల ఎంహెచ్ నగర్-2లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్ అహమ్మద్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా సీఐటీయూ జిల్లా నాయకులు దామెర రమేష్, భూ పోరాట కమిటీ సభ్యు లు మాదాసి వీరభద్రం, వీరస్వామి, రవి, శ్రీను, రాజేందర్, నాగేష్, లడ్డు, కుమార్, పెండేల ఈశ్వర దేవి తదితరులు పాల్గొన్నారు. మట్టెవాడ శివారు నిమ్మయి చెరువులో అంబేద్కర్ జయంతి సందర్భంగా కేకు కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా సీపీఐ వరంగల్ మండల కార్యదర్శి బుస్సా రవీందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా సమితి సభ్యులు కండె నర్సయ్య, వరంగల్ జిల్లా సమితి సభ్యులు వలబోజు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ దళిత సేన వ్యవస్థాపకులు జన్ను అనిల్ కుమార్, కొత్తూరి యాకేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతినిసికేఎం కాలేజీ ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, ఒయాసిస్ విద్యా సంస్థల అధినేత, డాక్టర్ జన్ను పరంజ్యోతి హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జన్ను పూర్ణప్రసన్న, ఎండీ అయూబ్, వేణు, జన్ను విజయ్ కుమార్, సామజికవేత్త పాలడుగుల సురేం దర్,గిన్నారం రాజు, దౌడు విజయరావు, సిలువేరు నగేష్, ఎంకె బాబు,ఆశీర్వాదం తదిత రులు పాల్గొ న్నారు. కౌన్సిల్ హాల్లో జేఏసి ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, పిఆర్ ఓ అయూబ్ అలీ, బయాలజిస్ట్ మాధవరెడ్డి, సెక్రటరీ విజయ లక్ష్మి, హార్టికల్చర్ అధికారి రమేష్,ఈఈ సంజయ్ కుమార్, జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, కార్యవర్గ సభ్యులు ధర్మరాజు, రాజారపు భాస్కర్, బోట్ల రమేష్,పుల్ల రమేష్, మోరే రమేష్, ఔట్ సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్, ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగుల శ్రీకాంత్, తదిత రులు పాల్గొన్నారు. ఖిలా వరంగల్ మండలం, మామునూర్ క్యాంప్‌లోని పోలీస్ శిక్షణ కళాశాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పోలీస్ శిక్షణ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాఘ్యనాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పోలీస్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ అధి కారులు, సిబ్బంది, శిక్షనార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కులు కల్పించారని అన్నారు. ఈ కార్య క్రమంలో డీఎస్పీలు భిక్షపతి, పాండు నాయక్, రమేష్, వేంకటేశ్వర రావు, రవీందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. కుల వివక్ష వ్యతి రేక పోరాట సంఘం ఆధ్వర్యంలో వరంగల్ కాశి బుగ్గ జంక్షన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. కెవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ మాట్లాడారు. కార్యక్రమం లో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఉదయ్, కొంగర వరుణ్ కుమార్, మడీపోజు అనిల్ కుమార్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.కొత్తవాడలో అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపా ముల వెంకట్రాములు మాట్లాడారు.కార్య క్రమంలో చందా రామకష్ణ ,కానుగంటి మోహన్ రావు, గొట్టిపల్లి హేమ సుందర్ రావు, ఆడెపు రమేష్, మధు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : అంబేద్కర్ జయంతి వేడుకలను వరంగల్ రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ స్టేషన్ మేనేజర్ బాలరాజు, కమర్షియల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, హెల్త్ ఇన్స్పెక్టర్ మధు, ఆర్ పి ఎఫ్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షుడు పల్లకొండ చంద్రమోహన్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అత్యంత పేదరికంలో పుట్టిన అంబేద్కర్ తన స్వయంకషితో పట్టుదలతో ప్రపంచ మేధావిగా ఎదిగారని అన్నారు. ఆయన స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఉన్నత చదువులు చదివి తమ వర్గ ప్రజలకు చేయూతని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రజనీకాంత్ సంపత్ పథ్వీరాజ్ రాజేందర్ నాగార్జున ఆఫీస్ బేరర్స్ పాల్గొన్నారు.నగరంలోని ఉర్సుగుట్టలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ముక్కెర రామస్వామి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో అప్పాజీ, వాణి, మూడేడ్ల ఉపేందర్, ఎండి రంజాన్, ఎస్కే యాకూబ్ పాషా, జుబేదా, మాషు, యాకమ్మ, భార్గవ మాహిష్మ పాల్గొన్నారు.

పర్వతగిరి : అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతీఒక్కరూ కషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కూసం రాంచందర్, జూలపల్లి గంగాధర్ రావు, పిన్నింటి సునీల్ రావు,పోకల శంకర్ తదితరులు పాల్గొన్నారు. మండలం లోని చింత నెక్కొండలో హితకారిణి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గటిక మల్లయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శంకర్ ఆధ్వర్యంలో జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపిఓ పాక శ్రీనివాసులు, ఏపీఓ సుశీల్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని అనంతరం, గోపనపల్లి,అన్నారం షరీఫ్ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రఘు, మోహినోద్దీన్,కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోడేటి దయాకర్,చౌటపల్లి సొసైటీ చైర్మన్ దేవేందర్,మాజీ సర్పంచ్ దేవేందర్, జన్ను నరసయ్య, మాదాసి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలోని పి ఎస్ సి ఎస్ చెన్నారావుపేట, తాసిల్దార్ కార్యాలయం ముందు ఎస్ఐ గూడా అరుణ్, పాత ముగ్దుంపురం యువ జ్యోతి యూత్ అధ్యక్షుడు గద్దల ప్రశాంత్ , మండల నిరుద్యోగుల సంఘం కన్వీనర్ జన్ను రవి వర్మ , లింగాపురం అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, లింగాపురం కళ్లెపు ప్రణీత్, సిద్ధార్థ హై స్కూల్ కంది గోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ నాయకులు , విద్యాసంస్థలు, నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి చిత్రపటానికి పూల మాలలు వేసి చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదాసి దేవేందర్, గుర్రం స్వామి, జన్ను రమేష్, మాదాసి రమేష్, వేల్పుల శ్రీకాంత్, పరికి నవీన్, చుంచు శేఖర్, గద్దల రాజు, కొయ్యల భాస్కర్, అరకల పోనేష్ యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : అశోక్‌నగర్‌లో దళిత కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గాదరి ఉప్పలయ్య గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండలపార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య,మర్రి రామస్వామి,బోడ పూలు నాయక్, ముంజల రమేష్, ప్రవీణ్, తలగంపల ప్రభాకర్,పిసరీ వెంకన్న, బద్దెపూరి కుమార్, మర్రి ఏసు,సానాది స్వామి కుందన పెల్లి సుధాకర్ తలగంపల గణేష్ మర్రి సాలయ్య మర్రి దావీదు,గుండ్లపెల్లి విజయ్, రాజాలు, మచ్చిక అశోక్,రామ సహాయం ఉపేందర్ రెడ్డి,మౌలానా, నాగరాజు,తోటకూరి కుమారస్వామి, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : అంబేద్కర్ జయంతి సందర్భంగా వరంగల్ మహా నగర పాలక సంస్థ16వ డివిజన్ ధర్మారంలోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో కేయు దూర విద్యా కేంద్రం కో ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్,మండలంలోని మనుగొండ గ్రామంలో మాలమహానాడు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము శ్రీకాంత్,చంద్రయ్యపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, ఊకల్ హవేలీ గ్రామంలో వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా నాయకులు ఎలిగేటి కిష్టయ్య, సంకతల సమ్మయ్య అధ్యాపకులు పోలేపాక ప్రణయ్,అల్లం మర్రెడ్డి,కంది కొండ రాజు,మర్రి క్రాంతి కుమార్,బోయ రాజు, కూనమల్ల అనిల్,మండల నరేష్ దక్క కుమారస్వామి, చిన్నపెల్లి సదానందం,రవి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. నెక్కొండలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, యూత్ జిల్లా, మండల అధ్యక్షులు శివకుమార్, ప్రశాంత్, ఆలయ కమిటీ చైర్మన్లు సుధాకర్‌రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, రాచకొండ రఘు, చెన్నకేశవులు, సాయిక్రిష్ణ, బొమ్మెరబోయిన రమేష్, ప్రభాకర్, శ్రీకాంత్, నాగయ్య భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ జాటోత్ రమేష్, సొసైటీ చైర్మన్ మారం రాము, మండల పార్టీ అధ్యక్షులు సంగిని సూరయ్య, కొమ్ము రమేష్‌యాదవ్, సురేష్, వెంకటనారాయణ, లక్ష్మయ్య, ఈదునూరి వెంకన్న ఈదునూరి రమేష్, గడ్డం రమేష్, కందిక చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకులు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలలో జయంతి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, బోట్ల పవన్, బట్టు సాంబయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు, సభ్యులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో : అంబేద్కర్ జయంతిని ఐనవోలు మండల కార్యదర్శి కాబోయిన లింగయ్య, ప్రజా సంఘాల నాయకులు సారంగపాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొంకాల నారాయణరెడ్డి, గుండెకారి మహేందర్, గబ్బెట రామ్‌కుమార్‌చ దీకొండ ఉప్పలయ, మడిగే నాగరాజు, బొమ్మకంటి యాకయ్య, రాయపురం కొమురయ్య, వంల్లయ్య ంఎంష తదితరులు పాల్గొన్నారు.



గురుబ్రహ్మాచార్యులకు జాతీయ పురస్కార అవార్డు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన మియాపురపు గురు బ్రహ్మాచార్యులకు ఉగాది పురస్కారాల సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో వంగాల శాంతి కృష్ణ చేతుల మీదుగా త్యాగరాజ గానసభ చిక్కడపల్లి హైదరాబాదులో ఆదివారం వాస్తు, జ్యోతిష్య శిరోమణి జాతీయ నంది పురస్కారం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

బెల్టుషాపులపై పోలీసు, టాస్క్‌ఫోర్స్ దాడులు

మద్యం స్వాధీనం, కేసులు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు షాపులపై నెక్కొండ పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు వేరువేరుగా దాడులు నిర్వహించి అక్రమ మద్యం విక్రస్తున్న పలువురిపై కేసు నమోదు చేయడంతోపాటు మద్యంను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని పెద్దకొర్పోలుకు చెందిన ఎండి సర్వర్‌మియా, అనంతుల వీరేష్‌ల వద్ద రూ.9890 విలువైన మద్యం, చిన్నకొర్పోలుకు చెందిన పబ్బతి సుధాకర్ వద్ద రూ.13390 విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్, పోలీసు అధికారులు విక్రయదారులపై కేసులు నమోదు చేశారు. అలాగే నెక్కొండ ఖైరున్నీషాబేగం వద్ద రూ.5100 విలువైన మద్యం, రెడ్లవాడలో గొరోజు ప్రమీల వద్ద రూ.5760 విలువైన మద్యం, కాసుల వెంకన్న వద్ద రూ.2250, పనికరలో రూ.2350, అలంఖానిపేటలో రూ.4760 విలువైన మద్యంతోపాటు బొల్లికొండ గ్రామంలో మరో దుకాణంలో దాడులు నిర్వహించి మద్యం స్వాదీనంతోపాటు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.



బెల్టు దుకాణాలకు విక్రయిస్తున్న రికార్డుల తనిఖీ

మండలంలోని మద్యం దుకాణంనుంచి బెల్టు దుకాణాలకు మద్యం విక్రయిస్తున్న ఆరోపణలు, బెల్టుషాపుల్లో మద్యం పట్టివేతతో డిటిఎఫ్ సిఐ రమేష్‌చంద్రా, ఎక్సైజ్ ఎస్సై శ్రావణి, నెక్కొండ ఎస్సై మహేందర్‌లు నెక్కొండలోని నాలుగు మద్యం దుకాణాలను తనిఖీ చేయడంతోపాటు రికార్డులను పరిశీలించారు. రికార్డులను పరిశీలించిన అధికారులు మాత్రం మద్యం దుకాణాల్లోని సీసీ కెమెరాల్లో విక్రయాలపై మాత్రం ఆసక్తి చూపకపోవడంపై పలువురు బహిరంగాగానే విమర్శిస్తున్నారు. అధికారుల వస్తూ వెళ్లారే తప్పా తనిఖీలుండవు, విచారణ క్షుప్తంగా చేపట్టరంటూ పలువురు అధికారుల తీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారులకు బెల్టుదుకాణాల్లో దొరికిన మద్యం నెక్కొండలోని ఏ దుకాణం నుంచి వెళ్లిందనేది వారి విచారణలో ఇట్టే తెలుస్తున్నా బెలుషాపుల్లో దొరికిన మద్యాన్ని పూర్తిగా విచారణ చేపట్టరనేది నానుడి. అధికారులకు, వ్యాపారులకు మద్యం ప్రియులు, బెల్టుదుకాణదారులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే పెన్షనర్లకు అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజీపేట రైల్వే పెన్షనర్ల అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రైల్వే పెన్షనర్స్ అసోషియేషన్ సంఘం అధ్యక్షుడు సంగమయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర పాకెట్ డైరీని నాయిని ప్రారంభించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైల్వే పెన్షనర్లు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని శాలువాలతో సన్మానించారు. అనంతరం ఐఎన్‌టీయుసి పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, జిల్లా అధికార ప్రతినిధి మొహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు పాలడుగు ఆంజనేయులు, సయ్యద్ అజ్గర్, కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, నాయకులూ ఇప్ప శ్రీకాంత్, సిరిల్ లారెన్స్, క్రాంతి భరత్ తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు బాధ్యత తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-హనుమకొండ





కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగా ప్రకటించిందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత భారత ప్రజలపై ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు.ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితం మొత్తం కుల నిర్మూలన కోసం, అది పోవాలంటే కులాంతర వివాహాలు జరగాలని పోరాటాలు చేశారని, జాతి సంపద మొత్తం జాతీయపరం చేయాలని ఆయన కలలు కన్నారని అన్నారు. కానీ అందుకు విరుద్ధంగా బీజేపీ పరిపాలన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య, ఫెడరల్ విలువలను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం రక్షణ కోసం బిజెపిని ఓడిస్తేనే అంబేద్కర్‌కు మనమిచ్చే ఘన నివాళులని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి,టి ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న,భాను నాయక్, మంద సంపత్ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంత్యోత్సవాలను హనుమకొండ జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జిల్లా అధికారి నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం కాపాడుకునే బాధ్యత దేశ ప్రజలదే అని రజక వత్తిదారుల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కమిటీ రజక వత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా సంఘం అధ్యక్షులు కల్లేపల్లి బాబు గారి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పొట్లపల్లి రాజు, జిల్లా పెళ్లి మానస ,బొడ్డుపల్లి శ్రీనివాస్, సదయ్య, జోష్న, చేరాలు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో మొదటిసారి ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, జనరల్ సెక్రెటరీ బొల్లారపుసదయ్య ,కోశాధికారి బోళ్ల అమర్ ఉపాధ్యక్షులు గోకరపు శ్యామ్ కుమార్ ,బొడిగె శ్రీను,జాయింట్ సెక్రెటరీలు సంపేట సుధాకర్ ,పోడిశెట్టి విష్ణువర్ధన్ ,కార్యవర్గ సభ్యులు మంచాల రాజు తో పాటు సీనియర్ జర్నలిస్టులు రోజనాల శ్రీను, నిమ్మకురి శ్రీనివాస్ శర్మ, కంకణాల సంతోష్, సదానందం హాజరయ్యారు. పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పరిమిల, నిరోషా, సందీప్ ,రాజ్ కుమార్ అనూష తదితరులు పాల్గొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు బద్దం వెంకట్రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి ,పెండెం రాజు, తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాదరావు, జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ రవీందర్ రాజు, మేకిరి దామోదర్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు. సీపీఐ(ఎం) పశ్చిమ మండల కార్యదర్శి వి వీరన్న.కార్యదర్శి వర్గ సభ్యులు టి ఉప్పలయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకన్న వల్లేపు రాజు ప్రజా సంఘాల నాయకులు పిఎస్ఎం. సుదర్శన్ సాంబన్నమహిళా సంఘం నాయకులు రమాదేవి రాధిక మంజుల స్వప్న గిరిజన సంఘం నాయకులు ధరావత్ రమేష్ సారయ్య ప్రభాకర్ లాలు శ్రీనివాస్ జగన్ గోపాలపురం భూ పోరాట కమిటీ సభ్యులు రవీంద్ర చారి సాంబయ్య నల్ల రవి అశోక్ కోరనేల్ పాల్గొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో వేల్పుల సారంగపాణి, ఆర్.టీ.ఎ. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వేణుగోపాల్ పటేల్, నాగనబోయిన సాంబయ్య, చంద్రమౌళి, మహేష్ ,గోపు సాగర్ , పిండి కుమార్ యాదవ్ , రాము, అశబోయిన అచ్యుత్, గొల్ల మహేష్, ప్రకాష్, రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్యలో ఎల్లేష్ మద్దెల ఎల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మండ సదాలక్ష్మి , మునిగాల బిక్షపతి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్ ఏఐట యూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి ఏఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్, వేల్పుల చరణ్ రవితేజ శివ పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : పేద ప్రజల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. ఎంజీఎం సెంటర్ నుండి ములుగు రోడ్డు, హనుమకొండ చౌరస్తా మీదుగా ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో హనుమకొండ కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి, గొర్రె కిరణ్, మహేందర్ రెడ్డి,గడ్డం శివరామకృష్ణ, పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ 56వ డివిజన్ విజయనగర కాలనీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలో ఎమ్మెల్యే నాగరాజు పాల్గొనిచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గం అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు బన్న ఐలయ్య సొసైటీ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అర్జున్ రావు, నరసయ్య మరియు ఈసి మెంబర్లు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, చందర్, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంక హరిబాబు, కందుకూరు పూర్ణచందర్, జనుప సారంగపాని, తో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. భీమారంలోని మాతశ్రీ మహిళ డిగ్రీ కళాశాలలో బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్) హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాస్టర్జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ బహుజన విద్యార్థి సంఘ నాయకులు ఓదెలా అరిస్టాటిల్,వెంకటేష్, శ్రీనాథ్, మహేష్, సునీల్ కళాశాల డైరెక్టర్ ముంద్రాతి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ రజినిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,అధ్యాపకులు వెంకటేష్ పాల్గొన్నారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో,వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, వేముల శ్రీనివాస్, టిపిసిసి రాష్ట్ర మైనారిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రహీమున్నిస్సా బేగం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వరం గల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ వరంగల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్‌లో కేక్ కట్ చేసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఔట్సోర్సింగ్ మహిళా ఎంప్లాయిస్‌కు చీరలు పంపిణీ చేశారు. అంబేద్కర్ వేడుకలు తిలకించేందుకు విచ్చేసిన సందర్శకులకు మజ్జిగ ప్యాకెట్లు, స్వీట్లు, వాటర్ బాటిల్స్ సరఫరా చేశారు. ఈ కార్యక్రమం వివేక్ చంద్ర జైస్వాల్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏవో మాట్లాడారు. ఎన్‌హెచ్ఆర్సీ డబ్ల్యుఈవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు, ఫౌండర్ మహమ్మద్ మొయినొద్దీన్ ఆదేశానుసారంజాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్ పర్యవేక్షణలో, ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ గనిపాక కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. లష్కర్ సింగారం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మట్టెడ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మేకల బాబురావు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొట్ల బిక్షపతి పుట్ట రవి మాదిగ ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ చైర్మన్ అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.టీఎస్ ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, వి.మోహన్‌రావు, వి.తిరుపతిరెడ్డి, డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇంచార్జ్ డైరెక్టర్ల బి.అశోక్ కుమార్, డైరెక్టర్ వి.మోహన్ రావు, డైరెక్టర్(ఫైనాన్స్) వి. తిరుపతి రెడ్డి , ఛీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.జనార్ధన్ గారు, సిజిఎంలు సి.ప్రభాకర్, కిషన్, రాజుచౌహాన్, అశోక్, రవీంద్రనాథ్, జిఎంలు, కంపెనీ సెక్రటరి కె. వెంకటేశం , డిఈలు తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ : ప్రపంచ తత్త్వవేత్తలలో భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒకరు అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ/ఎస్టి సెల్ సంచాలకులు డాక్టర్ తుమ్మల రాజమణి, విశ్రాంత విశ్వవిద్యాలయ ఆచార్యులు, పూర్వపు దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య ఎం.ఎర్రగట్టు స్వామి, ఇంజనీరింగ్ కళాశాల ఒప్పంద అధ్యాపకురాలు డాక్టర్ లక్ష్మి స్వాగతం పలుకగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పథ్వీరాజ్ వల్లాల వందన సమర్పణ గావించారు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య పి.కష్ణమాచారి , ఆచార్య చింతకింది సమ్మయ్యతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీలోని లెజెండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి గౌడ్ మాట్లాడారు.

శాయంపేట : మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో నిర్వహించిన అంబేద్కర్ జయంతిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు కందగట్ల రవి, అబ్బు ప్రకాష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మారపల్లి రవీందర్, చిట్టిరెడ్డి జంగారెడ్డి, ఎండి వలి హైదర్, ఆకుతోట సమ్మిరెడ్డి, బొమ్మెన రమేష్, మారపల్లి కట్టయ్య, రవి, రాజేందర్, మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కందగట్ల రవి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, సిపిఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య, ఆడెపు అశోక్, బిఆర్ ఎస్ వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, పెద్దిరెడ్డి కష్ణారెడ్డి, కుతాటి రమేష్, బలంతుల రాజు, దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్, క్రాంతి కుమార్, మగ్గం సుమన్, నాగుల పవన్ కళ్యాణ్, మంద సురేష్, నాలిక ప్రతాప్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షులు గజ్జి సదయ్య రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయికష్ణ, ఏఎన్ఎం స్వరూప పాల్గొన్నారు.


ఆత్మకూరు : ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, స్థానిక మాజీ సర్పంచ్ కమలా రాజేశ్వర్రావు, బిఆర్ఎస్ నాయకులు బొల్లోజు కుమారస్వామి, వెముల నవిన్, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, బహుజన నెత, అంబేద్కర్ వాది పెరుమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి చంద్రారెడ్డి బరుపట్ల కిరిటి అయోధ్య శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వరుణ్‌గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో రణధీర్ రెడ్డి,అర్షం రుజాకర్ , నిలం కుమార్, జనార్ధన్ ,యుత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. . హౌజుబుజుర్గు గ్రామంలో ఎంపీపీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు విశ్వరత్న సమాజ నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పెండేల బిక్షపతి, ముఖ్య అతిథి పొదుపు సంఘం అధ్యక్షులు నీల రవీందర్ మాట్లాడుతూ భహుజనుల బ్రతుకులు వారెందుకు మూలం భారత రాజ్యంగమే. కులమతాలు దేశ ప్రజలు అందుకు ఓటు హక్కు కల్పించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు అభివృద్ధికై వారి హక్కులపై ఉద్యమించిన మహా నేత అంబేద్కర్ అని వారి ఆశయాలను నేటి సమాజం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజన్న, సలీం పాషా,కరుణాకర్ నవీన్, కుమార్ సత్యం, గుండెబోయిన బాలకష్ణ ,డాక్టర్ హుస్సేన్, సాంబయ్య,యుత్ అధ్యక్షులు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని పులుకుర్తి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దండు రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ కాగితాల శంకర్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోవింద సంధ్య అశోక్, గ్రామ కార్యదర్శి హర్షం శ్రీను, పేరుక సత్యం, గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు, జాన పట్ల సుమలత, బొల్లం వేణుగోపాల్ ,సూర చందర్, అంకేశ్వర రాజు, గోవిందు ఆదం తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని జీపీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని గనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ బొబ్బిలి, సిబ్బంది పాల్గొన్నారు.

వేలేరు : మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్‌తో పాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయపార్టీల నాయకులు జుర్రు సంపత్,కారం శ్రీనివాస్ రెడ్డి, జోడుముంతల కిరణ్, విగ్రహప్రతిష్టాపన కమిటీ సభ్యులు, అంబేద్కర్ యువజన సంగం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అన్ని పార్టీల రాజకీయ నాయకులు, ఎంపీపీ మేకల స్వప్న, వైసీపీ నగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేడు ఇంద్రసేనారెడ్డి, సుక్కిన సంతాజి, గొర్రె మహేందర్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త, అంబేద్కరిస్ట్ మర్రి రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, సాతూరి వెంకన్న, నల్లగొండ రాజు, జె. రాజు, ఎ. నర్సింగం, సురేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నడికూడ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి నీరటి రాములు, కార్యాలయ సిబ్బంది చిల్లా రాజేంద్రప్రసాద్, జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి దళితరత్న అవార్డు గ్రహీత నీరటి రాములు గారు, గోవిందు నవీన్ కుమార్, గ్రామ కార్యదర్శి మందపెళ్లి సందీప్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ దుప్పటీ లడ్డూ, వైస్ ప్రెసిడెంట్ దుప్పటీ రమేష్, సంగాల సుమన్, దుప్పటీ సుమన్, కపాకర్, ప్రియరంజన్, డీలర్ సుమన్, దుప్పటి మొగిలి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఊరుగొండ గ్రామంలో పూర్వ విద్యార్థులు 20ఏండ్ల తర్వాత కలుసుకుని వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన వారు తమతో పాటు చదువుకున్న మిత్రులను తమకు విద్యాబుద్ధులు నేర్పిన ప్రయోజనాలు చేసిన గురువులను ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుని కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర ఎస్సై కొంక అశోక్ హాజరై ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య తగ్గుతుందని, దాన్ని పెంచడానికి అందరు కషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

నేడు (ఏప్రిల్ 15వ తేదీ సోమవారం) కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, సిబ్బంది పార్లమెంట్ ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు చెప్పారు. విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకుకలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని సూచించారు.

రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర పోరాటం నిర్వహించాలి


ప్రజాసంఘాల జిల్లా సదస్సులో కేయూ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ

నవతెలంగాణ- హనుమకొండ



మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తెలంగాణ గిరిజన సంఘం, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం చేతివత్తిదారుల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ సుందరయ్య భవన్ రామ్‌నగర్‌లో భారత రాజ్యాంగం-ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోతు వీరన్న అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రధాన వక్త కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గడ్డం కష్ణ హాజరై మాట్లాడారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 74ఏండ్లు అయినా రాజ్యాంగం లక్ష్యాలు నెరవేర్చకపోగా పాలక పక్షాలు రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన చేస్తూ నేడు రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలోని పాలక ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, అది ప్రజాస్వామ్య స్ఫూర్తికి పూర్తిగా విరుద్ధమైనదని రాజ్యాంగ రక్షణ కోసం మరో స్వాతంత్ర పోరాటానికి అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని దేశమంతా బాహాటంగా చర్చ చేస్తుందని, రాజ్యాంగాన్ని మారిస్తే వెనుకబడిన వర్గాలు, దళిత ,గిరిజన, మైనార్టీలు మళ్లీ బానిసలుగా బతికే పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే రాజ్యాంగ రక్షణకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు టి ఉప్పలయ్య బొట్ల చక్రపాణి మాట్లాడుతూ ప్రజలను నాలుగు వర్ణాలుగా విభజించే మనస్మతిని, భారత రాజ్యాంగంగా అమలు చేస్తామని బిజెపి ప్రభుత్వం కలలు కంటోందని ఎద్దేవా చేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగ స్ఫూర్తితో అనేకమంది దళిత గిరిజన, మైనార్టీ వర్గాల వారు చదువుకొని ఉద్యోగాలు చేస్తూ, రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా రాజకీయ రంగంలో ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, స్థానిక ప్రజా ప్రతినిధులుగా ఎన్నికవుతూ సమాజంలో గౌరవంగా బతికే స్థాయికి ఎదిగారని, రాజ్యాంగంలో చట్టం ముందు అందరూ సమానమే

అని పొందుపరిచారని అన్నారు. సమాజంలో కుల వ్యవస్థ, అంటరానితనం, ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపన చేయాలని అదే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వివిధ దేశాల రాజ్యాంగాలను, క్షుణ్ణంగా అధ్యయనం చేసి భారత దేశ ప్రజా సమూహానికి అనుకూలంగా రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి ఐద్వా నాయకురాలు రమాదేవిమాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపనకు, కుల మత ఆర్థిక అంతరాలు లేని నూతన సమాజం కోసం రాజ్యాంగాన్ని రక్షించుటకై పోరాటాలకు సిద్ధం కావాలని అదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ సదస్సులో ప్రజాసంఘాల నాయకులు రాధిక, మంజుల, అరుణ, రాజు, రమేష్, సారయ్య, జగన్, దానబోయిన రాంబాబు, కనకం కావ్య శ్రీ, గడ్డం అశోక్, ముడుసు నారాయణ, అర్శం రామ్ కి, శ్రీను, జోత్స్న, బొట్ల సారంగం, సతీష్, చేరాలు, జడ రమేష్, పోలురాజు, మామిడి నాగరాజు పాల్గొన్నారు.



ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏనుగుల గడ్డలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోషియేషన్ ఆధ్వర్యంలోకే .శే. గరిగే నీలమ్మ-శ్రీహరిల జ్ఞాపకార్థం కూతురు అరుణబాయి, మనువడు డాక్టర్ నవీన్ కొరవి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించారు. అనంతరం నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ నవీన్ కొరవి ఉచిత మెడికల్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏనుగులగడ్డ, గుడిబండల్, ఇందిరా నగర్, రాయపూర ప్రజలు ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ చీకటి శారద ఆనంద్, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మానస రాంప్రసాద్,మ 8 వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మి కుమారి సాంబయ్య , డివిజన్ అధ్యక్షుడు మొహమ్మద్ జాఫర్, అంబేద్కర్ భవన్ యూత్ అధ్యక్షుడు సురాసి ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

అంబేద్కర్ గొప్ప ఆదర్శవంతుడు : కాంగ్రెస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప ఆదర్శవంతుడని, ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, కాంగ్రెస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణాధ్యక్షురాలు, కౌన్సెలర్ జక్కుల అనిత వేణుమాధవ్, పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో జెండా ఎగరడం ఖాయం : కాంగ్రెస్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి లోక్‌సభ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఎన్ఎస్‌యుఐ జిల్లాల అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్, కందుకూరి అంబేద్కర్, మంగ ప్రవీణ్ తదితరుల ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, నాయకులు ఎవరున్నా ఎలా ఉన్నా తామంతా అండగా ఉంటామని, రాబోయే స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ కుట్రను ప్రతిఘటిద్దాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఏనాడో మరచిన కుల వ్యవస్థను తెరపైకి తెస్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ బీజేపీ కుల, మత వ్యవస్థను ప్రోత్సహిస్తూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నదని ప్రజలందరూ గమనించాలని, ప్రజాస్వామ్య వాదులంతా తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరమున్నదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత దేశ రాజకీయాలను చూస్తే, భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందన్నారు. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం మార్చాలని, అవమానించాలని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని కుట్రను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. దేశవ్యాప్తంగా బీజేపి పాలనలో దళితులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ముఖ్యంగా మహిళలపై దాడులు పెరిగిపోయాయన్నారు. వీటిపై పోలీస్ స్టేషన్ వెళ్లి వినతి పత్రాలు చేసుకోలేని దుస్థితిలో ప్రజలు ఉన్నారని,చాలా ప్రమాదకరమైన పరిస్థితిగా వివరించారు. నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కుల,మత విద్వేషాలను నియోజకవర్గాన్ని తాకకుండా ప్రజలందరూ జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న, ఎంపీపీ కందుల రేఖాగట్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, సింగపురం వెంకటయ్య, బూర్ల శంకర్, రాపోలు మధుసూదన్ రెడ్డి, పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి, తోట వెంకన్న, చేపూరి వినోద్, గుజ్జరి రాజు, ఎంపిటిసిలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, స్వామినాయక్, యాకయ్య, సంపత్ రెడ్డి, చాడ రాజ్‌కుమార్, నాగరాజు, హఫీజ్, యాట అశోక్, గుగులోత్ మోహన్ నాయక్, బోసు ఐలయ్య, చల్లా తిరుపతి పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో అంబేద్కర్..

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అపర మేధావి అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నారు. భారతదేశంలోని బడుగు, బలహీన, దళిత గిరిజన ప్రజల హృదయాల్లో అంబేద్కర్ ఎప్పుడూ పదిలంగా ఉంటారని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టారన్నారని, 127 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయన కీర్తిని కొనియాడాలని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు తమ వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. 25 సంవత్సరాల తర్వాత విద్యను బోధించిన ఉపాధ్యాయులను 1998-99 ఎస్ఎస్‌సీ బచ్చన్నపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు కలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అప్పటి రోజులను గుర్తు చేసుకొని, ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని చాగల్లు గ్రామంలో తోట భాగ్యలక్ష్మి మరణించగా ఆదివారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సా రంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చేపూరి కుమార్, నాయకులు పోగుల సుధాకర్, చేపూరి ప్రభాకర్, పొన్న రాజేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండగా బాల్యమిత్రులు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రానికి చెందిన సాంబారి శ్రీనివాస్ ఇరవై రోజుల కిందట రైలు ప్రమాదానికి గురై రెండు కాళ్ళు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న పదో తరగతి (1990-1991) బ్యాచ్ విద్యార్థులు మంగు వేదప్రకాష్ ఆధ్వర్యంలో స్నేహితున్ని పరామర్శించి, రూ.84వేల ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా అతని స్నేహితులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు కాళ్ళు కోల్పోవడం, అనుకోని ప్రమాదం చాలా బాధాకరమన్నారు. శ్రీనివాస్ భవిష్యత్తుపై భరోసా కలిగించి, జీవన పోరాటంలో ఓ ధైర్యాన్ని నింపే చిరు ప్రయత్నంగా భావించారు. ఆపదలో ఉన్న స్నేహితుడికి అండగా నిలిచిన మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంగు వేద ప్రకాష్, దొంగ వెంకటేశ్వర్లు, మహమ్మద్ ఫసలీ పాషా, చిలగాని విజయ్, తిరుపతి, శ్రీనివాస్, సారంగ పాణి, గట్టు మధు, సురేష్ రెడ్డి, రాజేశ్వరి, చింతకుంట్ల లక్ష్మీ, కొకోటి అన్నపూర్ణ, పావని, తదితరులు పాల్గొన్నారు.

ముత్తిరెడ్డి ఇకనైనా నీ భూ దందాలు మానుకో

మున్సిపల్ మాజీ చైర్ పర్సన్, టిఆర్ఎస్ నాయకురాలు ప్రేమలత రెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇకనైనా నీ కబ్జాకోరు భూదందాలు మానుకోవాలని జనగామ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ టిఆర్ఎస్ నాయకురాలు గాడి పెల్లి ప్రేమలత రెడ్డి హితవు పలికారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలోని ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనగామ నియోజకవర్గంలో అనేక భూ అక్రమ కబ్జాలకు పాల్పడిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి ఉందన్నారు. అలాంటి వ్యక్తి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నా సొంత పట్టా భూమిలో నుండి దారితీసి భూమిని ఆక్రమించుకునేందుకు ముత్తిరెడ్డి ప్రయత్నం చేశారన్నారు. అందుకోసమే అన్ని వివరాలతో ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయిందన్నారు. పేద ప్రజలకు నివాస స్థలాల కోసం భూమి పంచిన చరిత్ర మా కుటుంబానికి ఉందన్నారు. కానీ ఎవరి భూమిని గుంజుకున్న దాఖలాలు లేవు అన్నారు. ఓ కబ్జా కోరిక పేరొందిన మాజీ ఎమ్మెల్యే తాము ఇతరుల ప్లాట్లు ఆక్రమించుకున్నారని చెప్పడం సిగ్గుచేటన్నారు. వాస్తవాలు ఏమిటో తెలుసుకొని మాట్లాడాలన్నారు. చిటకోడూరు గ్రామ పేద దళిత ప్రజలు అనేకమార్లు ఛీ కొట్టిన ఆయనకు బుద్ధి రాలేదన్నారు. ఈ విషయాన్ని తమ అధినేత కెసిఆర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు.

బీజేపీతో పెను ప్రమాదంలో రాజ్యాంగం

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

మతోన్మాద కేంద్ర బిజెపి ప్రభుత్వంతో భారత రాజ్యాంగానికి పెను ప్రమాదం వాటిల్లనుందని సిపిఎం జిల్లా కార్యదర్శిమోకు కనకారెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని జనగామ పట్టణ కేంద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాపర్తి రాజు ఆధ్వర్యంలో మోకు కనకారెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కనకారెడ్డి మాట్లాడుతూ మనదేశంలో అంబేద్కర్ ఆశయాలకి, ఆలోచనలకు పూర్తి విరుద్ధమైన రాజకీయ వాతావరణంలో అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నామని తెలిపారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన హెచ్చరికలు నిజమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కుట్రలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహించి బీజేపీ అంతు చూస్తామన్నారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఒక రాజకీయ పార్టీగానున్న బీజేపీ, ఆ రాజ్యాంగం పైనే దాడికి ఎక్కుపెట్టిందన్నారు. గడిచిన ఈ 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రను గమనిస్తే డాక్టర్ అంబేద్కర్ హెచ్చరికలు నిజమవుతున్నట్లు స్పష్టంగా కనబడుతున్నదన్నారు. ఈ ప్రక్రియను నిలవరించకపోతే తదుపరి అంబేద్కర్ జయంతి నాటికి భారత రాజ్యాంగం మరింత బలహీన పడుతుందని, ఆ రాజ్యాంగం ఆధారంగా నిర్మించబడ్డ రాజకీయ ప్రజాస్వామ్యం కనుమరుగవుతుందన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, ఆయన ఆశయాలు, ఆయన కలలుకన్న నూతన ఆధునిక భారతదేశం, అసమానతలు లేని సమాజం సాధించాలంటే అందుకు తొలిమెట్టు భారత రాజ్యాంగాన్ని నిష్కర్షగా పట్టుదలతో అమలు చేయించుకోవటమేనని అన్నారు. లౌకిక, ప్రజాతంత్ర, రిపబ్లిక్‌ని నిర్మించడం భారత పెట్టుబడిదారీ పాలకుల వల్ల కాదని స్వాతంత్ర్యానంతర చరిత్ర నిరూపిస్తున్నది అన్నారు. ఆ కర్తవ్య నిర్వహణ బాధ్యత కీలకంగా శ్రామిక వర్గ పార్టీ అయిన కమ్యూనిస్టుల మీద, విప్లవ శక్తులమీద వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, పట్టణ కమిటీ సభ్యులు బాల్నే వెంకటమల్లయ్య, నాయకులు సిహెచ్. రాజయ్య, కె.వరలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాన్ని నిలబెట్టండి :

సీపీఎం జనగామ పట్టణ కార్యదర్శి ప్రకాష్

అంబేద్కర్ ఆలోచన స్ఫూర్తితో నీతి నిజాయితీకి ఓటేసి ప్రజాస్వామ్యాన్ని బ్రతికిద్దామని సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జనగామలో ఏసి రెడ్డి నగర్ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి గుండె మల్లేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వాన్ని కూలదొలి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. నీతి నిజాయితీగా ఉన్న పార్టీని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, పల్లెర్ల లలిత, నాయకులు కంటి అంజనేయులు, జేరిపోతుల యాకస్వామి, బూడిది సంపత్, బిట్ల లక్ష్మి, పసిలాది ఎల్లమ్మ, ఎర్ర అనిత,రాగల ఉమా, బొట్ల ఎలేంద్ర, సుంచు ప్రభ, వేముల మౌనిక, లావణ్య, ప్రమీల, మేడ క్రాంతి, గుండె టింకుల్, గంగమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి వేలాదిగా ప్రజలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, సిపిఎం,సిపిఐ, పార్టీలతో పాటు ఆయా ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలను సాధిస్తామని ప్రతినభూనారు. జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మాజీ చైర్ పర్సన్ ప్రేమలతా రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర రావు, శ్రీనివాసరావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేద్దామన్నారు.



బచ్చన్నపేట : మండలం కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా సమాజం మారాలని ఈ సమాజంలో అణగారిన వర్గాల ప్రజల కోసం అనగా పడుతున్నటువంటి ప్రజల కోసం పాటుపడిన గొప్ప నేత అంబేద్కర్ అని వారు చేసిన సేవలను కొనియాడారు. సిపిఎం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి బాపురెడ్డి, బెల్లంకొండ వెంకటేష్, మిన్నాలపురం యెల్లయ్య, రామగల్ల అశోక్, కంత్రి అయిలయ్య, కనుకయ్య, ఎంపిటిసిలు నల్లగొని పుష్ప బాల కిషన్ గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్య, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు కోడూరు మహాత్మాచారి, కొలుగూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ప్రజలు మేలు కొనాలని, ప్రజల పక్షం కోరుకునే సీపీఎం పార్టీ అభ్యర్థులను గెలుపొందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. ప్రతి పేద మధ్య తరగతి కుటుంబాలకు రాష్ట్రంలో గాని దేశంలో గాని పోరాడి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం పార్టీ అని మండల పార్టీ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. ఇప్పటికైనా దేశాన్ని రక్షించే పార్టీలకు పట్టం కట్టాలని ఈ రోజుల్లో హిందుత్వం, ముస్లింలు, మాత విభేదాలు సృష్టించి వారు వారి పట్టాభిషేకులుగా నిర్వహించడం కోసం మన మధ్య ఈ విధమైన చర్చలు లేపుతున్నారని వారు సామాన్య ప్రజల మేలుకొలకపోతే దేశం అధోగతి పడుతుందని అన్నారు.

లింగాలఘనపురం : ఎన్నికల కోడ్ సాకుతో డాక్టర్ అంబేద్కర్ జయంతి ప్రభుత్వం విస్మరించడం దారుణం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగలు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, విహెచ్‌పిఎస్ నాయకులు గడ్డం సోమరాజు మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు నల్ల ఉపేందర్ మాదిగ, నరసింగ నరేష్ మాదిగ, రాం చెందర్, కుంటి మహేందర్ మాదిగ, బర్రె మల్లేష్ మాదిగ, నక్క వంశీ మాదిగ, సాయి మాదిగ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంను కాపాడుకోవలసిన భాద్యత అందరిపై ఉందని పలువురు ప్రముఖులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అంబేద్కర్ అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు దేశానికి అందించిన విలువైన సేవలను స్మరించుకున్నారు. మండలంలోని నెల్లుట్ల, కుందారం, నేలపోగుల, కళ్లెం, మాణిక్యపురం, జీడికల్, వడ్డిచర్ల, గ్రామాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కోత్తపల్లి, గుమ్మడవెల్లి, నాగారం, మంథోనిగూడెం, ఏనబావి గ్రామాల్లో ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్, యువజన సంఘం సభ్యులు రామచంద్రయ్య, యాకయ్య, మల్లేశం, అనిల్, విష్ణు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు శ్రీనివాస్, ఉపేందర్ రెడ్డి, వీరయ్య, రాజు, శ్రీశైలం, విజయమనోహర్, సత్తయ్య, యాదగిరి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : భారత ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పాలకుర్తి నియోజక వర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి గిరగాని కుమారు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడని కొందరివాడు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో







బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గంగు కృష్ణమూర్తి, బండి పెల్లి మనెమ్మ, ఆదినారాయణ, కూస భాస్కర్, ఎంపిటిసి పుష్పలీల-నాగన్న, జలగం కుమార్ గాదే పాక భాస్కర్, గోనే మహేందర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు. బహుజన కులాల ఐక్యవేదిక ఇతర సామాజిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ద్వారా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఎస్సీ కాలనీ నుండి పాలకుర్తి గ్రామపంచాయతీ మీదుగా సర్దార్ పాపన్న విగ్రహం చేరుకొని బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కేకు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు దేవరాయ సాయిలు, కమ్మగాని వెంకటేశ్వర్లు, గజ్జి సంతోష్, మోత్కుపల్లి విజయ్, సీపీఎం జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి స్వామి, జలగం నరేష్, తూర్పాటి సారయ్య చెరుపల్లి అశోక్, కోతి సుధాకర్, గుమ్మడి రాజుల సాంబయ్య, క్రాంతి శివసాగర్, అనంతోజూ సోమేశ్వర్, గాదపాక కిరణ్ నంద్యాల ఉమాకర్, మోత్కుపల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, పట్టణ అధ్యక్షుడు రవీందర్, యువజన నాయకుడు రమేష్, వాణి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : బడుగు, బలహీన వర్గాలు, దళిత, మైనార్టీ వర్గాలకు హక్కులు కల్పించిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశాబ్ద కాలంగా రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కార్తీక్, మండల ఉపాధ్యక్షుడు ప్రేమ్, లింగాలఘనపూర్ అధ్యక్షుడు ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : రాజ్యాంగ పరిరక్షణకై ప్రతీ పౌరుడు బాధ్యతగా తీసుకొని, సమిష్టిగా కృషి చేయాలని జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకై అన్నివర్గాలు సమిష్టిగా పోరాడి అంబేద్కర్ ఆశయాల సాధనకై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్, అక్కేనపల్లి సాయి, ప్రశాంత్, గ్యార బన్నీ, నితీష్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి కోసం తండ్లాట..!

4 నెలలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మినరల్ వాటర్ అందించడంలో అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వేసవి కాలం వచ్చేసింది... తాగు నీటి సమస్య మొదలైంది. ప్రజలు నీట కోసం తంటాలు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరా సక్రమంగా సాగడం లేదు... మరోవైపు మినరల్ వాటర్‌కు అలవాటు పడిన ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామ ప్రజలు స్థానికంగా ఉన్న ఐజల్ వాటర్ ప్లాంట్‌ను నమ్ముకుని ఉన్నారు. దాదాపు రెండు నెలలుగా మినరల్ నీరు సరిగ్గా అందక అల్లాడుతున్నారు. సమీపంలోని మండల కేంద్రానికి వెళ్లి తాగునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి దాపురించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయితీ బోరుతో స్థానికంగా ఐజల్ యాజమాన్యంతో నడుస్తున్న వాటర్ ప్లాంటులో మొదట రూ. 5, అటు తర్వాత రూ. 7లతో క్యాన్ నీటిని కొనుక్కుని తాగుతున్నారు.

రెండు నెలలుగా ప్లాంటులో నీళ్ళు రాక ఇబ్బంది

సర్పంచ్ పదవీకాలం ముగిసింది. పట్టించుకున్న నాథుడు లేరు. స్థానిక పంచాయితీ కార్యదర్శి, స్పెషలాఫీసర్ దృష్టికి గ్రామస్థులు సమస్యను తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపణలు వస్తున్నాయి. డిస్ ప్లేలో సభ్యత్వ కార్డు చూపిస్తున్న డబ్బులు పోతున్నాయి గానీ, మినరల్ వాటర్ రావడం లేదని, గతంలో దుర్వాసనతో వచ్చేవని, గ్రామ పంచాయితీ అధికారులకు ఫిర్యాదు చేయగా, ఐజల్ యాజమాన్యంతో మాట్లాడి, ప్లాంటు వారిదే పూర్తి బాధ్యతని చెప్పినట్లు పలువురు చెబుతున్నారు. ప్లాంటులో మినరల్ మిషన్లు పనిచేయని దుస్థితి నెలకొంది. వాటర్ ప్లాంటు నెలకొల్పి పదేండ్లు గడుస్తుంది. కానీ ప్లాంటు నిర్వహణలో ఏనాడూ పంచాయితీ అధికారులు, ఐజల్ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఏదేమైనా వేసవిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు పలుమార్లు వేడుకున్నా, సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా, ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా మినరల్ నీరు అందించాలని డిమాండ్ ప్రజలు చేస్తున్నారు.

మా గోస పట్టించుకునేదవరు :

కోల హరిక్రిష్ణ, గ్రామస్థులు



త్రాగు నీటి కోసం నాలుగు నెలలుగా సతమవుతున్నాం. కనీసం త్రాగు నీరు కూడా ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు.. మా పై దయవుంచి త్రాగు నీరు అందించాలని కోరుతున్నాం.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం :

గాదె రాజు, స్థానికుడు



వాటర్ ప్లాంటు యాజమాన్యం, పంచాయితీ కార్యదర్శి మధ్య గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో త్రాగు నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలి.

తాగునీరు అందించమంటే ఇంత అలుసా : అట్ల రాజు, స్థానికుడు



త్రాగు నీరు అందించమంటే ఐజల్ ప్లాంటు నిర్వాహకులు, పంచాయితీ అధికారులు ఒకరంటే ఒకరిపై ఏలాంటి బాధ్యతలు లేవని పంచాయతీ అధికారి చెబుతున్నారు. తద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నాం. త్రాగునీరు అందించమంటే ఇంత అలుసా .? మాసమస్యను పరిష్కరించాలి.

సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళాం :

జేసు మణి, పంచాయితీ కార్యదర్శి



గ్రామంలో త్రాగు నీటి సమస్యపై ఐజల్ వారితో పలుమార్లు చెప్పాం. ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళాం. మిషన్ భగీరథ నీరు సజావుగా ప్రతీ ఇంటికీ సరఫరా అవుతుంది. కానీ గతంలో నిర్వాహకులు ఐజల్ ప్లాంటును అప్పుల్లో ఉంచారు. గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులతో పలుమార్లు చర్చించాను. త్వరలోనే ఉన్నతాధికారుల సూచన మేరకు మినరల్ వాటర్ అందించి, సమస్య పరిష్కరిస్తాం.



ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాటాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని, అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కొండూరి నరేష్, తడక సుమన్, పల్లెర్ల ధర్మేందర్, బెల్లంకొండ నరేష్, దేవరకొండ రాజు, అప్పాజీ తిరుపతి, దేశోజు వెంకటేశ్వర చారి, రంగు సంతోష్, కంసాని చంద్రశేఖర్, తోట శోభన్, ఆళ్ళ రవి, పల్నాటి లక్ష్మీనారాయణ, చిదురాల నిర్మల, దిడ్డి శిల్ప, షబానా, ఎట్టి లలిత, పల్నాటి లక్ష్మి, గండు రజిత, పాలకుర్తి సునీత, సరిత, గడ్డం ధనలక్ష్మి 33 మంది పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్‌కు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని మేడారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కల్లూరి వీరా చారి(20) అనే వ్యక్తి చెవిటి మూగ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు. తండ్రి మృతి చెందాడు. తల్లి కూలి నాలి పనులు చేసి కుటుంబాన్ని పోషిస్తుంది. చెవిటి మూగ అయినా వీరాచారికి కంటి ఆపరేషన్ హైదరాబాద్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయాల్సి ఉందని తల్లి దాతల సహాయం కోరగా, ముప్పన్పల్లి సహాయ నిధి టీం, అధ్యక్షుడు అబ్బు సతీష్ దాతల నుండి విరాళాలు సేకరించి ఆదివారం అతని వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సాయం ఇంటికి వచ్చి అందించి అండగా నిలిచారు. ముప్పనపెల్లి సహాయ బృందం సభ్యులతో ఆర్థిక సహాయం అం దించిన అబ్బుల్ సతీష్ సహాయ బృందానికి వారి కుటుంబ, వివిధ ప్రజాసంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముప్పనపల్లి సహాయ బృందం అధ్యక్షుడు అబ్బు సతీష్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయనిధి సభ్యులు తిప్పనపల్లి విజయ్, తిప్పనపల్లి కిరణ్ పాల్గొన్నారు.

యూత్ క్రేజ్ బైక్ పల్సర్ : ఎస్ఐ సంతోష్ కుమార్

నవతెలంగాణ-మరిపెడ



యువతను ఆకట్టునేలా బైకు రూపొందించి మార్కెట్లోకి పంపడంలో బజాజ్ ముందంజలో ఉంటుందని, ఎప్పటికప్పుడు బైకుల్లో నూతన మోడల్ రూపొందిస్తూ బైక్‌లవర్స్‌ను ఆకర్షించడంలో బజాజ్ కంపేనీ దిట్ట అని మరిపెడ సెకండ్ ఎస్ఐ గండ్ర సంతోష్ కుమార్ అన్నారు. బజాజ్ వారు పల్సర్ అమ్మకాలలో నెంబర్ వన్ ఐన శుభ సందర్భంగా క్రొత్త పల్సర్ 150 అప్ గ్రేడ్ మోడల్ ను లాంచ్ చేశారు. ఆదివారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ నాని షోరూంలో పల్సర్ బైకు నూతన మోడల్‌ను లాంచ్ చేశారు. దీని ఎక్స్ షోరూమ్ ధర రూ.1,12,301 గా ఉందని, దీనిలో బ్లుటూత్, యూయస్.బి, డిజిటల్ కన్సోల్, ఆకర్షణీయమైన క్రొత్త గ్రాఫిక్స్ తో విడుదల చేశారు. ఈ బైలు బ్లాక్ రెడ్, బ్లాక్ సిల్వర్ బ్లాక్ బ్లూ రంగులలో లభ్యమౌతుందని ప్రొప్రేటర్ వేణు కుమార్, సేల్స్ మేనేజర్ కొండ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం ఫైనాన్స్ మేనేజర్ కిషోర్, అసిస్టెంట్ మేనేజర్ ఉపేందర్, హీరో, హెూండా, టీవీస్ షోరూంల ప్రొప్రేటర్లు పాల్గొన్నారు.

యువకుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గూడూరు



గత కొన్ని రోజుల క్రితం మండలంలోని మరిమీట్ల గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కొమ్ములవంచ గ్రామానికి చెందిన మైదం రాజుకు రెడీమేడ్ డ్రెస్సెస్ మహబూబాబాద్ అసోసియేషన్‌లో ఆదివారం 40 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ లక్ష్మి గణపతి డ్రెస్సెస్ రెడీమేడ్ షాప్‌ను రాజు నిర్వహిస్తున్నారు. ఆక్సిడెంట్‌లో గాయపడ్డ రాజు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నాయని తెలుసుకున్న మహబూబాబాద్ రెడీమేడ్ డ్రెస్సెస్ వ్యాపారస్తులు అందరి సహాయ సహకారాలతో రూ.40000 అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నిర్వాహకులు భోనగిరి గిరిధర్ గుప్తా, పొద్దుటూరి సత్యనారాయణ, వంగ యోగి, పయ్యావుల కిరణ్, సోమ కోటి, వేమిసేట్టి కిరణ్ కుమార్, ఆకుల సోమయ్య, పయ్యావుల శరత్ తదితరులు పాల్గొన్నారు.



కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి : రంగు మురళీ గౌడ్

నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. ఎన్నికల్లో వచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఓరిగంటి సతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవరావు, బెడద మంజుల,బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, శ్రీరామ్ జగదీష్, జాటోత్ వెంకన్న, బానోత్ వెంకన్న, ఎండీ జాని, దుంపల ఉప్పలయ్య, రాంచరణ్ తేజ్, ముద్దసాని రవి, సంపత్, యాకన్న, చంద్రమౌళి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారామ ఆలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని ఉల్లేపల్లి గ్రామంలోని సీతారాముల ఆలయ వార్షికోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవోపేతంగా నిర్వహించారు. శనివారం రాత్రి అర్చకుల శ్రీరంగం లక్ష్మణ స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో గణపతి పూజ, ధాన్యాదివాసం, పుష్పాదివాసం, ధనాధివాసం, చేయాదివాసం, కార్యక్రమాలు చేపట్టగా, ఆదివారం హెూమం, పుణ్యాహవచనం, పూర్ణాహుతి కార్యక్రమాలు అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన క్రతువును అర్చకులు, పండితులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ చిర్రబోయిన చిర్రబోయిన ప్రభాకర్ సునీత దంపతులు హెూమం క్రతువు నిర్వహించగా, తవిసి వీరభద్రం సుజాత దంపుతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, చుట్టు పక్కల తండాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అదే విధంగా గ్రామంలోని ముత్యాలమ్మ ఆలయానికి కూడా వార్షికోత్సవం నిర్వహించారు. అమ్మవారికి భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో చలమల శ్రీనివాస్ రెడ్డి, మద్దోజు వెంకన్న, మోర వెంకన్న, సోమ లక్ష్మీనారయణ, భద్రయ్య చిర్రబోయిన సత్యనారయణ, పెద్దబోయిన శ్రీను, వంకాయలపాటి తిరుమలరావు, పెద్దబోయిన రంగన్న, రాచమల్ల వెంకన్న, పెద్ద వెంకన్న చిర్రబోయిన విజయ్, గ్రామస్తులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



కుమ్మరి సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ

మండల కుమ్మర సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రిజిస్టర్ నెంబర్ 880 /2014 గల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్ ప్రజాపతి ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలో మండల కుమ్మరి సంఘం కార్యాలయంలో జరిగింది. జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు అల్వాల శ్రీశైలం ప్రజాపతి, జిల్లా ఉపాధ్యక్షుడు అలవాల వెంకన్న ప్రజాపతి, ఆధ్వర్యంలో మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. గౌరవాధ్యక్షుడుగా కొయ్యాడ రామయ్య ప్రజాపతి (ఎల్లంపేట),గౌరవ సలహాదారులు అలువాల మల్లయ్య ప్రజాపతి (చిల్లంచర్ల), గణపారపు మల్లయ్య ప్రజాపతి (నీలికుర్తి) నూతన మరిపెడమండల కుమ్మర సంఘం అధ్యక్షుడుగా అలవాల ఉపేందర్ ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి దూకుంట్ల వెంకన్న ప్రజాపతి, కోశాధికారిగా పాలబిందెల సోమయ్య ప్రజాపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక విష్ణువర్ధన్ ప్రజాపతి, అసోసియేషన్ అధ్యక్షుడుగా బొమ్మనపల్లి రమేష్ ప్రజాపతి, మండల ఉపాధ్యక్షుడుగా అలవాల సీతారాములు (అబ్బాయిపాలెం) ప్రజాపతి, కొలిచల్మా సతీష్ ప్రజాపతి (చిల్లంచర్ల), బొమ్మనపల్లి నాగరాజు ప్రజాపతి, కార్తికేయ బట్టల షాప్ కార్యదర్శి గుమ్మడిదల లింగమూర్తి, ప్రజాపతి, మరిపెడ కార్యదర్శులు అలువాల హుస్సేన్ (ప్రజాపతి) గాలివారిగూడెం, అల్వాల యాదగిరి ప్రజాపతి (రాంపురం) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, సందీప్, ప్రిన్సిపల్ రాచకొండ రామచంద్రయ్య, ప్రజాపతి అలవాల శ్రీనివాస్, అబ్బాయిపాలెం అల్వాల యుగంధర్, మరిపెడ అల్వాల కిరణ్, మరిపెడ అలవాల కృష్ణ, మరిపెడ అన్ని గ్రామాల నుంచి ఈ కమిటీకి ఎన్నికయ్యారు.

ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని ఆత్మహత్య

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన బొంత వెంకటేష్ (35) ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది స్థానికుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి వెంకటేష్ హైదరాబాదులో ఇసుక కొనడం బయటకి పంపడం వ్యాపారం చేస్తున్నాడు దీంతో వ్యాపారంలో తీవ్ర నష్టం రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతో హైదరాబాదు నుండి గూడూరు మండల కేంద్రంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఉండే తన ఇంటికి వచ్చి ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం ఫ్యాన్‌కు వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుడు తండ్రి రాములు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు మృతుడికి భార్య, కూతురు కుమార్తె ఉంది.

లక్ష్మక్క జాతరలో ఎంపీ కవిత

గూడూరు : అపరాజపల్లి గ్రామంలో జరుగుతున్న లక్ష్మక్క జాతరలో ఎంపీ మాలోతు కవిత పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజన లంబాడ సంస్కృతి సాంప్రదాయాల మధ్య నిర్వహించే ఈ జాతరకు ఎంపీ కవిత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భూక్య చందర్, సన్నూరి శీను, రమ్మల్లు, ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ జైపాల్, మాజీ సర్పంచ్ మూడు మోహన్ నాయక్, ఉన్నాల యుగంధర్, భాస్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మరిపెడ

స్వాతంత్ర ఉద్యమంతో సంబంధం లేని బిజెపి నేడు సామాజిక న్యాయాన్ని పౌర హక్కులను సమాధి చేస్తూ ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారుతున్నాయని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అబ్బాయి పాలెం, ఎడ్జెర్ల, సీతారాంపురం, తాళ్ల ఉకలు, వెంకంపాడు, తదితర గ్రామంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ కేవీపీఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్, సామాజిక సంస్కరణ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ జయంతుల సందర్భంగా జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పులే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజెపి కుట్రలు చేస్తుందని అన్నారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్, పుల్లూరి క్రాంతి, మట్ట మురళి, మల్లెపంగు విజయ్, గోపి రమేష్, గోపి మధుసూదన్, వంగూర్ నవీన్, మహేష్, రామన్న, చింత వెంకటేష్, గంగుల వెంకటేష్, నవీన్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి వేడుకలను ఆదివారం అబ్బాయి పాలెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు బెస్త సంజీవరావు, డాక్టర్ సమ్మయ్య కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జనక నాగరాజు, ఉపేందర్ రాజు, బాబు, రాముడు, లక్ష్మణ్, రంజిత్, అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో...

మరిపెడ పురపాలక సంఘం కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యాలయం ఎదురుంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు సింధూర రవి నాయక్, వార్డు కౌన్సిలర్ పరశురాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డప్పు వెంకటేష్, సభ్యులు గణేష్, సైదులు, బాష్పంగు రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

మండలంలోని గుండెపుడి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు గునిగంటి మోహన్, మండల నాయకులు కందాల రమేష్, గుండా గాని మధుసూదన్, షేక్ షరీఫ్, తాటికొండ అనంత చారి, కాంగ్రెస్ నాయకులు గుండగాని రంగానాథ్, నాగరాజు యమని నారాయణ చరణ్, సాయి కుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...

ఎల్లంపేట, అబ్బాయిపాలెం, మరిపెడ, రాంపురం, బావోజి గూడెం, ఆనేపురం, తాళ్లవుకల్, బురహాన్‌పురం, పిఎస్ గూడెం, ఎడ్జెర్ల, తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

బయ్యారం : మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ నాయకులు గంట శ్రీనివాస్, సోమవరపు రవి, తుడుం రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ హాజరై డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యూడేమోక్రసి నాయకులు రామగిరి బిక్షం, తుడుం వీరభద్రం, బిఆర్ఎస్ నాయకులు జర్పుల శ్రీని నాయక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నెమలి బిక్షపతి, బాల్యం రవి, ఉమ్మడి నాగయ్య, మందుల గణేష్, ఎచ్చు రమేష్, ఇమ్మడి వెంకన్న, కేదాసు గిరి, నందిపాటి సురేష్, టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్, అధ్యక్షుడు బి.బావ్ సింగ్, జి.రామారావు, బి. రామారావు, చిరంజీవి, పూర్ణచందర్, రూప్లా, టిఎస్ టిడిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రామారావు, రాంబాబు, బీసీ సంక్షేమ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్ బాబు, బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్, లైవ్ ఐక్య వేదిక మండల నాయకులు బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

గంగారం : మండల కేంద్రంలోని కోమట్లగూడెం గ్రామంలోని శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచాడని ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ



సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ దుర్గం సమ్మయ్య జనగాం పెంటయ్య జాడి వెంకన్న జనగాం రవి సునారి వెంకన్న జనగాం ముత్తయ్య వనం యాకబ్రం తది తరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అంబేద్కర్ అందరివాడు అని ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు దర్శనాల శ్రావణ్, సామాజిక సేవ కార్యకర్త సేను రాజేష్ అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నెమ్మది యాకయ్య, వీరబోయిన కిషోర్, సామాజిక సేవ కార్యకర్త సెను రాజేష్,అంకం సోమేశ్వర్, ధర్మారపు వెంకన్న నెమ్మది వెంకన్న, బాలాజీ, రాము, సురేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గార్ల : రాజ్యాంగ నిర్మాత,అంటరానితనం పై అలుపెరుగని సమరం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సిపిఎం, సిఐటియు అధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపియం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అంటరానితనం విముక్తికై నిరంతరం కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు కోటయ్య, ఎల్లయ్య, బిక్షం, సాయి,నవీన్, రాజేష్, శ్యామ్ ,రాము,అంజయ్య, వెంకటేశ్, సంపత్, వెంకన్న, రామకృష్ణ, అజేయ్,మల్లేశ్ తదితరులు ఉన్నారు.

కెవిపిఎస్ అధ్వర్యంలో...

బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజల కొరకు అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చూపిన మార్గం లో యువత పయనించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు వంగూరి రాములు అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ని కెవి పి ఎస్ అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమం లో కెవి పి ఎస్ మండల కార్యదర్శి చింత ఎల్లయ్య, నాయకులు కాగితపు ఎల్లయ్య,వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు,గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాళోత్ శాంతి కుమార్, భూక్య హరి నాయక్,రమేష్, సిహెచ్. వెంకటేష్, వి.అశోక్ తదితరులు ఉన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం, వివిధ రాజకీయ పార్టీలు, దళిత సంఘాల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జీనత్ కుమార్, అంబేద్కర్ విగ్రహ వ్యవస్థాపక అధ్యక్షులు నేత గాని నాగేశ్వరరావు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు వంగూరి రాములు, ధనియాకుల రామారావు,గంగావత్ లక్ష్మణ్ నాయక్,బి.హరి,ఎల్లయ్య, జి.శ్రీను,జి.మురళీ తారక్,యం.శ్రీనివాస్,వై.రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ లను వైద్య అధికారి సతీష్, ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.కృష్ణ గౌడ్,రాము గౌడ్, డి.రాము, వెంకటేశ్వర్లు, ఎస్.కె యాకూబ్ పాష తదితరులు ఉన్నారు.

పెద్దవంగర : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్, బీఎస్పీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు పొడిసెట్టి సైదులు గౌడ్ ఓరుగంటి సతీష్, జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ గౌడ్, పన్నీరు వేణు, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు చిలుక దేవేంద్ర సంజీవరావు, బెడద మంజుల, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ సీతారాం నాయక్, శ్రీరాం జగదీష్, చింతల భాస్కర్, పటేల్ నాయక్, బోనగిరి లింగమూర్తి, బిక్షపతి, ఎరుకల సమ్మయ్య, దుంపల ఉప్పలయ్య, ఆవుల మహేష్, ఎండీ జాను, జాటోత్ వెంకన్న, ముద్దసాని రవి, చంద్రమౌళి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : అంబేద్కర్ జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి బీజేపీ ఎస్సీ మోర్చా తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కొలుపుల శంకర్, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, గడల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో...

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజవృత్తిదారుల సంఘం తొర్రూర్ మండల అధ్యక్షులు నిమ్మలి సోమయ్య, జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళి

డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి నాగమలయ్య, జిల్లా కార్యదర్శి బిక్షపతిలతో పాటు తొర్రూరు, దాంతలపల్లి, పెద్దవంగర, నెల్లికుదూర్, నరసింహుములపేట బాధ్యులు యాకూబ్, యాకయ్యా, వంశీకృష్ణ, జంపయ్య, చైతన్య, వెంకటేశ్వర్లు, నాయకులు నరసింహస్వామి, అజయ్, జనార్ధన్, అజయ్, సోమయ్య, చిరంజీవి, విజయ్, రవి, రాజన్న, నాగు మేరా, వనజ, లింగరాజు, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనేక హక్కుల ఆయుధాలు అందించారని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి అంబేద్కర్ కాలనీలో శేషం ప్రశాంత్ అధ్యక్షతన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సభ జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో భారత ప్రజలకు అనేక హక్కులు ఆయుధాలుగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, గ్రామ పెద్దలు కత్తుల మల్సూర్, డాక్టర్ రమేష్, వార్డు సభ్యులు లింగాల రాజు, తోలెం వెంకన్న, బెల్లంకొండ శ్రీనివాస్, మాదారపు నాగరాజు, ఎండి బాబు, మాణిక్యం, శేష వెంకన్న కాలనీవాసులు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మార్నింగ్ వాక్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మహనీయుల స్మృతిలో ఆదివారం మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఏప్రిల్ నెల మహనీయులకు జన్మనిచ్చిన నెల, అలాగే బి.ఆర్. అంబేద్కర్ జయంతితో పాటు ఉస్మానియా విప్లవ విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి వర్ధంతి కూడా కావడం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు టీపీటీఎఫ్ జిల్లా నాయకులు తెలిపారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జార్జ్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తర్వాత మార్నింగ్ వాక్ మొదలై రైల్వే స్టేషన్ సమీపంలోని బాబు జగ్జీవన్ రాం, ఇల్లందు రోడ్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు నివాళులు అర్పించి కోర్టు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుంది. అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన అనంతరం టీపీటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు, సిద్దోజు కవిత, మైస శ్రీనివాస్, చుంచు శ్రీశైలం మాట్లాడారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా ఆనాడు పూలే మొదలుపెట్టిన పోరాటాన్ని రెండు శతాబ్దాలు గడిచినా, ఇప్పటికీ కొనసాగించాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బలాస్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, చీకటి ఉపేందర్, ఏ.సువర్ణ మండల బాధ్యులు రాచకొండ ఉపేందర్, ఎస్.విద్యాసాగర్, సంగ శ్రీనివాస్, సామ సత్యం, కవిత,హరిణి, శ్రీలత, బి.రాజు, భువనగిరి మధు, పివైఎల్ నాయకులు పైండ్ల యాకయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళిత రత్న కామ సంజీవరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ ప్రజా ప్రతినిధులు సామాజిక, ప్రజా, విద్యార్థి సంఘాల బాధ్యులు స్థానిక కోర్టు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు భూక్య మురళి నాయక్, మున్సిపాలిటీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జిన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గణపురపు అంజయ్య, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, నాయకులు ఇనుగుర్తి సుధాకర్, తప్పెట్ల వీరన్న నీరుడు సామేలు, మందుల రఘు మంద శశి వార్డు కౌన్సిలర్లు పోతురాజు, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రమేష్, అంబేద్కర్ సంఘం నాయకుడు రంగన్న ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అగ్నిమాపక శాఖ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

అగ్నిమాపక వారవత్సవాల్లో భాగంగా ఆదివారం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఎండి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో అగ్నిమాపక శాఖ జెండాను ఆవిష్కరించి అగ్ని ప్రమాదంలో మరణించిన అగ్నిమాపక సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరుతూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. వారోత్సవాల్లో భాగంగా అజ్ఞాత కేంద్రంలో అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలను స్టాల్‌గా ఏర్పరిచి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది నగేష్ ,రమేష్ ,భార్గవ్, సురేందర్, ధన్ సింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల దాడులు సిగ్గుచేటు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

అధికార అహంతో కాంగ్రెస్ నేతలు ప్రతిపక్షాల కార్యకర్తలపై దాడులకు తెగబడటం సిగ్గు చేటని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన రైతు, బిఆర్ఎస్ కార్యకర్త ఎండి అక్బర్‌పై మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్నం సోమిరెడ్డితో పాటు కొంత మంది కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులు చేయడం వలన తీవ్రంగా గాయపడటంతో విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు డివిజన్ కేంద్రంలోని సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అక్బర్‌ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు టిఆర్ఎస్ కార్యకర్త అక్బర్ ప్రభుత్వ చెరువు కుంట నుండి మొరం మట్టిని తన వ్యవసాయ భూమిలో పోసుకుంటే ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు ప్రభుత్వ కుంటలో మొరంను తీసుకుపోవాలంటే కాంగ్రెస్‌లో చేరాలని భౌతిక దాడులు చేసి గాయపరచడం బాధాకరమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఎక్కడ ఎలాంటి దాడులు, దౌర్జన్యాలకు పాల్పడలేదని వాపోయారు. జిల్లా ఎస్పీ, డీఎస్పీలు స్పందించి విచారణ చేపట్టి దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు.

క్రికెట్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ ఉచిత శిక్షణ నిర్వహించినున్నట్లు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య, జై హనుమాన్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి, హెచ్సీఎ సభ్యులు లక్ష్మణ్ బాబు ఆదివారం తెలిపారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఎ) అధ్యక్షులు జగన్మోహన్ రావు సహకారంతో వేసవి కాలంలో ఈనెల 20 నుండి సమ్మర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఇటీవల కాలంలో ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నిర్విరామంగా క్రీడాకారులకు క్రీడా పోటీలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు క్రీడా ప్రతిభాను పెంపొందించేందుకు గాను జిల్లాలో క్రికెట్ క్రీడాకారులకు అండర్-16, అండర్-19, అండర్-23, పురుష, మహిళ క్రీడాకారులకు క్రికెట్ కోచ్ పైడిమల్ల సందీప్ నేత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత క్రికెట్ కోచింగ్ పై ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 18లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధ్యక్షులు ధనసరి సూర్య తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి ప్రత్యేకమైన శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

తాడ్వాయి : మండలంలోని వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పంచాయతీల ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కాల్వపల్లి, కాటాపూర్, తాడ్వాయి, నార్లాపూర్, వివిధ గ్రామాలలో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు. కాగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని పాఠశాలల్లో, అన్ని గ్రామ పంచాయతీలలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, ఆదివాసి సంఘాల నాయకులు, విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కల్పించాలి

టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య డిమాండ్

నవతెలంగాణ-ములుగు

ఉపాధ్యాయులకు టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కల్పించాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ములుగులో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి పోరిక రఘురాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత లేకుండానే పదోన్నతులు కల్పించాలని, 2010 సంవత్సరం ముందు అపాయింట్మెంట్ అయిన వాళ్లను టెట్ నుంచి వినయించాలని, టెట్ విషయమై ఉపాధ్యాయులకు క్లారిటీ ఇవ్వాలని కోరారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను ప్రత్యేక టెట్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ టెట్ విషయంపై సంఘాల రాష్ట్ర సంఘ నాయకులు స్పందించాలని, ప్రభుత్వం స్పందించని యెడల కార్యచరణ ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ఉపాధ్యాయ నాయకులు పోరిక మోహన్ లాల్, జిల్లా బాధ్యులు జయరాం, రఘురాం, టిపిటిఎఫ్ వెంకటాపూర్ మండల బాధ్యులు గూగుల్ రాందేవ్ ప్రతితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం ధర్మారం (అయ్యవారిపేట)లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వాజేడు మండల కేంద్రంలో మొరుమూరు పంచాయితీ మొట్లగూడెం గ్రామంలో అంబేద్కర్ జయంతి కమిటీల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ త్యాగాలను ప్రజల కోసం ఆయన చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను గూర్చి సమావేశానికి హాజరైనటువంటి వక్తలు తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రజలందరూ పాటుపడాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

సీఎం రేవంత్‌ను కలిసిన పిప్పాల రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ భూ పాలపల్లి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ కలిశారు. శని వారం రాత్రి హైదరాబాద్‌లో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కలిసి మున్నూరు కాపు కార్పొ రేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ పాటు పడాలి

మంత్రి సీతక్క తనయుడు సూర్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్

నవతెలంగాణ-ములుగు



డాక్టర్ అంబేద్కర్ ఆశయాల కోసం అందరూ పాటుపడాలని మంత్రి సీతక్క తనయుడు సూర్య, కాంగ్రెస్ ములుగు జిల్లా సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ అన్నారు. అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు వారు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి అందరికీ సీట్లు పంపిణీ చేశారు. అనంతరం సూర్య ప్రవీణ్ మాట్లాడారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శనీయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలు పాటించాలని అన్నారు. అంబేద్కర్ ఆశయ కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని వారు కోరారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన జీవితం చిరస్మరణీయమైనదని, దేశానికి చేసిన సేవలు లక్షల సంవత్సరాలైన దేశ ప్రజలు మరువబోరని నిరంతరం స్మరిస్తూనే ఉంటారని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో షెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ చిన్నతనంలోనే సామాజిక, ఆర్థిక కష్టాలు ఎదుర్కొన్నప్పటికి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్న లక్ష్యాన్ని ఆయన ఏనాడు విడనాడలేదని, అన్నిటిని ఎంతో ధైర్యంగా అధిగమించి భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారని తెలిపారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతత్వం ఆయన స్ఫూర్తితో రూపుదిద్దుకున్నాయని అన్నారు. అంబేద్కర్ తన జీవితాన్ని కుల వివక్షను రూపుమాపడానికి, అణగారిన వెనుక బడిన వర్గాలను సముద్ధరించేందుకు అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. అణగారిన, వెనుకబడిన వర్గాల విముక్తికి విద్య ఒక్కటే బలమైన సాధనమని ఆయన విశ్వసించారని అన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలన్నారు. యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ అధికారి సునీత, డి.ఆర్.డి.ఓ నరేష్, డిఎంహెచ్.ఓ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ రావు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో :

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని బిజెపిని అధికారానికి దూరం చేయడమే అంబేద్కర్‌కు ఇచ్చే ఘన నివాళి అని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో సిపిఎం జిల్లా కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచం గర్వించే మేధస్సు అంబేద్కర్ ది అన్నారు. అనేకమందిని ప్రభావితం చేసిన మహనీయుడాని కొనియాడారు. కానీ ఇప్పుడు కేంద్ర బీజేపీ సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో ఉన్నత విద్యకు అట్టడుగు పేదలను దళితులను దూరం చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పని చేస్తుందన్నారు. బీజేపీ మతం ప్రాతిపాదికగా దేశాన్ని ఏలాలనుకుంటోంది. రాజ్యాంగం స్థానంలో మనుస్మతిని అమలు చేయజూస్తోంది. మరోసారి ఎన్నికైతే మతం తప్ప ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ఫెడరలిజం, సామాజిక న్యాయం ఇవేమీ ఉండవు. ఫలితంగా దేశం అధోగతి పాలవడం ఖాయం. ఈ పాలన ఇలాగే కొనసాగితే విద్వేషాలు, ఉద్రిక్తతలు, అల్లర్లు, మానవ మారణహెూమం తప్ప ఏమి మిగలదు. అందుకే మతోన్మాద శక్తుల్ని అధికారానికి దూరం చేయడం, రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే అంబేద్కర్‌కి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య, పార్టీ నాయకులు ఆకు దారి రమేష్, తోట శ్రావణ్, ఎండి చిన్న రాజాకు, ఎండి రఫీ,మేకల మహేందర్, రాజు, వి లక్ష్మి, రజిని, ఉషారాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో :

అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కషి చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్జి,జిల్లా ఉపాధ్యక్షులు ఆత్కూరి శ్రీధర్ అన్నారు. ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సి ఆర్ నగర్ కాలనీలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమా అలంకరణ చేశారు. అనంతరం నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత స్థానాలకు ఎదగాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ప్రతి ఒక్కరూ చదువు విజ్ఞానంపై దష్టి పెట్టాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిమ్న కులంలో జన్మించినప్పటికీ అత్యున్నత చదువులు చదివి ప్రపంచ మేధావిగా ఎదిగారని ఐక్యరాజ్యసమితి సహితం బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతోత్సవాలు జరుపుతు న్నాయంటే ఎంతటి మహానుభావుడు అర్థం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సమ్మన్న, రాములు, రజనీకాంత్, స్వామి, ఫలిత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చదువుకోవడం వల్లనే ప్రపంచ విజేతగా నిలిచారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రరావు అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబెడ్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సింగరేణి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ హాలులో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జడ్జి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కూనూరి సురేష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి శ్రీ బల్ల మహేందర్ , పోక్సో కోర్టు పి. పి. విష్ణువర్ధన్ రావు , శ్రీనివాస్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ప్రియాంక, సుధారాణి, ఎస్సై శ్రీమతి సంధ్యారాణి , తెలంగాణ బి సి సంక్షేమ సంగం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని, విద్యావంతుల వేదిక నాయకులు రాదండి దేవేందర్, బుద్దిస్టు సొసైటీ అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు కోలా శ్యామ్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల భార్గవ్, పి.ఆర్.టి.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, మాల మహానాడు నాయకులు జోగుల సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజన్న, నక్క తిరుపతి, ఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు బౌత్ విజయ్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, పొలిసు సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ కొలేపాక బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.సందర్భంగా అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రేగొండ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిలువేరు సంపత్, రేగొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టెం శంకర్ పాల్గొన్నారు. కనపర్తి గ్రామంలో కెవిపిఎస్ నాయకులు గుర్రం దేవేందర్ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రేగొండ ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి ,కట్ల చంద్రకర్ మోరే అశోక్ కోలేపాక సాంబయ్య రొంటాల సదయ్య పసుల శంకర్ బండి రమేష్ పార్నందుల రమేష్ బిఆర్ఎస్ యూత్ నాయకులు మైస వీరజ్ గజ్జల రామకష్ణ రొంటాల ప్రశాంత్ కొలెపాక అంజిత డార్విన్ మైస గణపతి మైస జగదీశ్వర్ గడ్డం భరత్ ఇటికల రాజు మైస రాజశేఖర్, గుర్రం రజినీకాంత్ భద్రయ్య చంద్రయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : అంబేద్కర్ జయంతినిమండల కాంగ్రెస్ పార్టీ, కాటారం, మల్హర్ మండలాల ఎమ్మార్పిఎస్,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,ఎమ్మార్పీఎస్ కాటారం అధ్యక్షుడు మంతెన చిరంజీవి,మల్హర్ అధ్యక్షుడు కేశారపు నరేశ్,తాండ్ర మల్లేష్, సది, మంథని సమ్మయ్య కిరణ్, దినేష్, సిద్ధు, రాములు, సురేందర్, దినేష్ పాల్గొన్నారు.

చిట్యాల :అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎస్సై శ్రవణ్‌కుమార్, జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శివారు వెంకటరావుపల్లి (సి)గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకల్ని ఏ వై ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

గణపురం : మండలంలోని గణపురం చెల్పూర్ గ్రామాలలో కుల మతాలకి అతీతంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గ్రామ పెద్దలు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేశారు. కాకతీయ తర్మల్ విద్యుత్తు కేంద్రంలో సిద్దయ్య అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ తిక్క సంపత్ ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు

మహదేవపూర్ : మండలంలోని అన్నారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఈరుగురాల రాజబాపు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, మాజీసర్పంచ్ పనేం రాజబాపు, యూత్ కాంగ్రెస్ నాయకులు నగేష్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు మంచినీళ్ల శ్రీను, లస్మయ్య స్వామి, తిరుపతి, శేఖర్‌రెడ్డి, బాణయ్య, దేవేందర్, విష్ణు శశి, రిషి పాల్గొన్నారు. బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బిసి జాతీయ సంఘం నాయకులు పంతకాని శ్రీనివాస్ గడ్డం స్వామి నల్లబుగా ధర్మయ్య దుర్గం పోశం, రామ్మూర్తి, దేవరావు, ఆకుల శ్రీధర్ కల్వేని రాములు పిడుగు బాపు మెరుగు పెద్ద సమ్మయ్య మెరుగు శేఖర్ సముద్రాల తిరుపతి వేమునూరు వెంక రెడ్డి మంథని రవితేజ చింతకుంట సదానందం బుర్రి శివరాజు రమేష్ పాల్గొన్నారు.



బొడ్రాయి వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామంలో శ్రీదేవి-భూదేవి సహిత బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ వార్షికోత్సవంలో ఆదివారం కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ బొడ్రాయి వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో గ్రామ అభివద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద రావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి -అనిల్ యాదవ్, దేవరపల్లి మల్లారెడ్డి, పోషాల రాజు, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, రవితేజ, వల్లభనేని శ్రీనివాసరావు, వాసం స్వామి, గోపగాని రాజు, జక్కి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ ఆర్థికసాయం

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-తాడ్వాయి

బైక్ పై నుండి పడి చావు బతుకుల్లో ఉన్న ఆదివాసి విద్యార్థి, ఆపన్న హస్తం కోసం ఆదివాసి విద్యార్థి ఎదురుచూపు, సహాయం చేయాలని కోరుకుంటున్న ఆదివాసి పేద కుటుంబం సోమవారం అనే శీర్షిక 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురించడంతో బంధాల జిపి మాజీ సర్పంచ్ ఊకే మోహన్ రావు స్పందించి, బాధితుని తల్లి సుతారి చంద్రకళకు మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బంధాల జిపి మాజీ సర్పంచ్ ఊకే మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం, ఐటిడిఏ పీవో స్పందించి బైక్ పై నుండి పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న బొల్లెపల్లి గ్రామానికి చెందిన సుతారి బాను ప్రకాష్ అనే ఆదివాసి విద్యార్థికి ఆర్థికసహాయం అందించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అట్లాగే ఇంకేమైనా దాతలు కూడా వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామసాయం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ-ములుగు

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగం ఫలాలు అందుకుంటున్నామని, అన్ని గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్అన్నారు. ములుగు మండలం సర్వాపూర్, రాయినిగూడెం గ్రామాల్లో ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకొన్నారు. సర్వాపూర్ అంబేద్కర్ సెంటర్‌లో విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేశారు. ఈ కార్యక్రమానికి సీపీఎం ప్రజా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఈరోజు రాజకీయంగా అనుభవిస్తున్న ఫలాలు అన్ని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని భాగమే అని అన్నారు. అంబేద్కర్ ఎన్నో అసమానతలు అవమానాలు ఎదుర్కొని రాజ్యాంగం రాసిన వ్యక్తిగా ఎదుగడం నిజంగా అభిమానించడమే అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రజలందరూ చైతన్యం కావాలని రవిగౌడ్ పిలుపు నిచ్చారు. ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహంతో పాటు మహనీయుల విగ్రహాలు ప్రభుత్వమే తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన శ్రీహరి గౌడ్, సాంబయ్య గౌడ్, గైకాడి సమ్మయ్య, తిరుపతి బిక్షపతి, ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మంకిడి రవి,వజ్జ రాజు, గిరిజన సంఘం నాయకులు కార్తీక్, మంకిడి పూర్ణ చందర్, గొంది రవికుమార్, దప్పగట్ల రామస్వామి, స్వామి, సాంబయ్య. ఆగబోయిన వెంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ, బీఆర్ఎస్ మాటలు నమ్మి మోసపోవద్దు

కాంగ్రెస్ పార్టీతోనే అభివద్ధి సాధ్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్, బిజెపి పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం ఎంతో అభివద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని చేల్పూర్ లక్కం చంద్రయ్య గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివద్ధి జరుగుతుందన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే తెలంగాణ రాష్ట్రం మరింత అభివద్ధి చెందుతుందన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేందుకు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. దీనికోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. తనకు ఎంత మెజార్టీ వచ్చిందో అది తగ్గకుండా వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అంత మెజార్టీ సాధించాలని కోరారు. దానికోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణం కట్టుకొని పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటరం మండల కేంద్రంలో ప్రగతిశీల విద్యార్థి ఫెడరేషన్ నాయకుడు జార్జిరెడ్డి వర్ధంతి సందర్భంగా భారత ఐక్య యువజన సమాఖ్య యువైఏపిఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ, జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో దయ్యాల పోసెట్టి,రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అవసరాలను ముందే ఊహించి, వాటి పరిష్కారం మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంస్కరణలు చేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కషి చేశారని, అంబేద్కర్ ఆశయల కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని తెలిపారు. అనంతరం ములుగు కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, కలేక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మాట్లాడుతూ భారతదేశాన్ని సమర్థవంతంగా పరిపాలించడానికి ఒక ఆదర్శవంతమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించాడని, అటువంటి మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరపున హదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు. నేటి పాలకులు, యువత అంబేద్కర్ చదివిన విధానాన్ని, వారు కష్టపడిన విధానాన్ని, వారు ఏ విధంగా కుటుంబాన్ని పోషించుకున్న విధానాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భావితరాలతో వారి జీవితాన్ని మార్గదర్శకంగా చూపెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, హట్కర్ సమ్మయ్య, అజ్మీర రాజు, అంగోతు రాజు, సుభాష్, శంకర్, కోకిల శ్రీరంగం, సునీల్, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పస్రా గ్రామం సుందరయ్య నగర్‌లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ కార్యదర్శి కడారి నాగరాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆ రోజుల్లో చదువుల విషయంలో ఎంతో కష్టపడి చదివి విదేశాల్లో లా బారిష్టర్ చదివి రాజ్యాంగ నిర్మాతగా దేశంలో, ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందారని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను వారసులు కొనసాగించడం మన ముందున్న లక్ష్యం అని అదే మనం అంబేద్కర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం మురళి ఆధ్వర్యంలో పిల్లలకు పెద్దలకు అందరికీ అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు పొదిల్ల చిట్టిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంబాల మురళి, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, నాయకులు జిట్టబోయిన రమేష్, కొమ్ము రాజు శ్రీ రామోజు సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబానికి సరుకుల పంపిణీ



భూపాలపల్లి టౌన్ : అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ రాచర్ల ప్రభాకర్ కుటుంబానికి ఆదివారం మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, జ్యోతి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా సరకులు అందజేసినట్టు చెప్పారు.

అక్రమంగా మట్టి తరలిస్తే చర్యలు

ఐబీ ఈఈ బసవ ప్రసాద్‌గౌడ్

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణప సముద్రం సరస్సు నుండి ఇష్టారాజ్యంగా మట్టి తరలిస్తున్న వారిపై ఐబీ అధికారులు ఉక్కు పాదం మోపారు. గత నాలుగు రోజులుగా సరస్సు నుండి రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున మట్టి తరలిస్తుండడంతో ఐబీ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన ఐబి డి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ సరస్సు పరిసరాలను పరిశీలించి మట్టి తరలించినట్టు గుర్తించారు. దీంతో గణపురం తహసిల్దార్ మురళీధర్ రావు ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, లకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇలాంటి అనుమతులు లేకుండా సరస్సు నుండి అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని డి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ హెచ్చరించారు.

నవతెలంగాణ 6
జయశంకర్ ములుగు - భూపాలపల్లి
సోమవారం | ఏప్రిల్ 15, 2024 | www.navatelangana.com

హెచ్‌ఎం ఆర్డీఎస్‌లో వివాహ దినోత్సవ వేడుకలు

చిన్నారులకు కూలర్ బహుకరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని హెచ్ఎంఆర్ డిఎస్‌లో శనివారం రాత్రి కేటీకే 1 గ్రూప్ ఎజెంట్ రాజశేఖర్-సంధ్య వివాహ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు బిస్కెట్లతో పాటు. భోజనం, పండ్లు, టవల్స్ పంపిణీ చేశారు. చిన్నారుల వేసవి ఉపశమనం కోసం ఎయిర్ కూలర్‌ని బహుకరించారు. కార్యక్రమంలో వారి కుమారుడు అభిలాష్ ,కుమార్తె డాక్టర్ అలేఖ్య ,అల్లుడు డాక్టర్ రాము ,ఓవర్మెన్ అబ్దుల్ అలీమ్ ,రఘు, హెచ్ఎంఆర్డిఎస్ నిర్వాహకులు రజిత రాజన్న పాల్గొన్నారు.





ట్రాక్టర్ ఒనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడిగా కొక్కు శ్రీనివాస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని ట్రాక్టర్ యజమానులు ఆదివారం సమావేశమై నూతనంగా ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా కొక్కు శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కన్నెబోయిన ఐలయ్య యాదవ్, రాం మోహన్‌రావు, కమిటీ ఉపాధ్యక్షులుగా ఎండీ షఫీ, ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్‌ఖాన్, కోశాధికారిగా కూరతోట మహేష్, చిలుముల రాంచంద్రం, కార్యవర్గ సభ్యులుగా సోనారి రవి, కొక్కు రాకేష్, సంపత్‌ను నియమించారు.



మృతుల కుటుంబాలకు జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలను ఆదివారం పరామర్శించిన చిట్యాల జెడ్పీ టీసీ గొర్రె సాగర్ మండలంలోని వెంకట్రావుపల్లి(సి) మతులు నాంపల్లి సదయ్య,శనిగరం బద్ది పోచమ్మ, జూకల్ గ్రామంలో కురుమిళ్ళ రాజయ్య కొత్తపేట గ్రామంలో జాలిగాపు సాయిలు కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సాను భూతిని తెలిపారు.వారితో మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ పూల్ల సుమన్ కనకం తిరుపతి సతీష్ జూకలు ఎంపిటిసి జంబల తిరుపతి మాజీ సర్పంచ్ పుట్టపాక మహేందర్ దొడ్డే శంకర్ జలిగపు తిరుపతి ఉమ్మనవేణ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నెంబర్‌ప్లేట్ లేని వాహనాలు సీజ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని ప్రధాన కూడలీలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నాఖాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలను తనిఖీ చేశారు. నెంబర్ ప్లేట్స్ 15 ద్విచక్ర వాహనాలను సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు సరైన పత్రాలను కల్గి ఉండాలని, నెంబర్ ప్లేట్స్ తప్పసరిగా ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రాజేశ్వరరావు, ఎస్సై ప్రసాద్, సీఆర్‌పీఎఫ్ బలగాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రజక సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఆవిష్కరించారు. చాకలి ఐలమ్మ సంక్షేమ సంఘం ధోబీగాట్ శివమడేలయ్య దేవాలయం, మచిలీ బజార్ (కాపువాడ ఘాట్) హన్మకొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నాయిని ముఖ్య అతిథిగా హాజరై శివమడేలయ్య దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు రాజేందర్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రజక సంఘం అభివద్ధికి తనవంతుగా కషి చేస్తానని, వారి అభివద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మాజీ



కార్పొరేటర్ పుప్పాల ప్రభాకర్, సీనియర్ నాయకులూ చీకటి వీరస్వామి, డివిజన్ అధ్యక్షుడు ఎస్. కుమార్ యాదవ్ మరియు చాకలి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు రామాలయం ముస్తాబు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీపట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. ఎంతో ప్రాముఖ్యత ఉన్న పట్టాభి రామాలయంలో భద్రాచలంలో నిర్వహించే విధంగా ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈనెల 13 నుండి కార్యక్రమాలు తొల్లక్కంతో ప్రారంభం కాగా శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 17న స్వామివారి కల్యాణోత్సవం జరగనుంది. అనంతరం ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ23వ తేదీన పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవ కార్యక్రమాలను వేద పండితులు గోవర్ధన దుర్వాస చార్యులు వేణుగోపాలాచార్యులు శ్రీనివాసచార్యులు శాస్త్రోత్తంగా క్రతువులు నిర్వహించనున్నారు



పది రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా భక్తులు సీతారాముల కల్యాణానికి హాజరుకానున్నారు.

అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని రైతువేదిక ప్రక్కన ప్రభుత్వ స్థలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, భవన నిర్మాణం చేపట్టాలని ఆదివారం దళిత సంఘాల నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే జీఎస్ఆర్ సానుకూలంగా స్పందించి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై దళిత సంఘాల నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు మగ్గం సుమన్, మారపల్లి క్రాంతి



కుమార్, అంకేశ్వరపు ఐలయ్య, నాగుల పవన్ కళ్యాణ్, మంద సురేష్, నాలికే ప్రతాప్ పాల్గొన్నారు.

శ్రీసీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న 'చల్లా'

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలోని శ్రీసీతారామ చంద్రస్వామిని ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17న శ్రీరామనవమి సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవం, తదుపరి వచ్చే బ్రహ్మోత్సవాల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై గ్రామ ప్రముఖులతో మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చర్చించారు. గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో కలిసి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఉంటూ స్వామి వారి సేవా



కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో నాయకులు పోతు రమణారెడ్డి, కర్ర ఆదిరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

బీఎస్పీకి చల్లా నారాయణరెడ్డి రాజీనామా

మల్హర్‌రావు : కాటారం పిఏసిఎస్ చైర్మన్, సీనియర్ నాయకుడు చల్లా నారాయణరెడ్డి బిఎస్పీ పార్టీకి రాజీనామా చేసినట్లుగా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మంథని నియోజకవర్గ ప్రజలకు వెన్నంటే ఉండి, సదా వారికి 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ తరుపున పోటీ చేశానని, రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, నా వ్యక్తిగత కారణాల వల్ల బీఎస్పీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లుగా తెలిపారు.కార్యాచరణ, భవిష్యత్ ప్రణాళిక త్వరలో ప్రకటిస్తానని తెలిపారు.



అచ్చ సుదర్శన్‌కు అవార్డు

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న అచ్చ సుదర్శన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డును ఆన్‌లైన్ ద్వారా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ మనం ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తి ఈ అవార్డును అచ్చ సుదర్శన్‌కు ఆదివారం అందజేశారు. అచ్చ సుదర్శన్ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా 27ఏండ్లు పని చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులకు విద్య అందిస్తున్న సందర్భంగా అతని సేవలను గుర్తించి మనం ఫౌండేషన్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా పిఆర్టియు పిఆర్‌టియు హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి, పాఠశాల ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్ రెడ్డి, నిగ్గుల శ్రీదేవి అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కట్ల రమ, విద్యా వాలంటీర్లు జ్యోతి, బాబు రావు, ఐఆర్పి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

రేపు ఎంపీ ఎన్నికల సన్నాహక సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

పరకాల పట్టణంలోని జీఎంఆర్ గార్డెన్‌లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం నిర్వహించనున్న పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, గండ్ర అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు చేయాల్సిన కర్తవ్యాలను వివరిస్తారని తెలిపారు.